# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 5, నవంబర్ 2023 16 పేజీలు


## బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు మజ్లిస్ తంతాలు



2లో...

## జగిత్యాల నియోజకవర్గంలో
# త్రిముఖ పోటీ



2 లో..

కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల మధ్య మాటల యుద్ధం

ఇంటింటా తిరుగుతున్న ప్రధాన పార్టీ అభ్యర్థులు

వ్యూహాలకు పదను పెడుతున్న అధినాయకులు

మద్దతు తెలిపితే భూమితో పాటు సంఘ భవనాలు కట్టిస్తామని హామీలు

ప్రచారంలో ప్రధాన పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ప్రధాన పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం పెరుగుతుంది. జగిత్యాల జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉండగా మూడు ప్రధాన పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులను ఆయా పార్టీల అధినాయకత్వం ఖరారు చేసింది. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు కాంగ్రెస్ తాటిపర్తి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ వైద్యులు మాకునూరి సంజయ్ కుమార్, బిజెపి వైద్యురాలు బోగ శ్రావణిలకు ఆయా పార్టీలు టిక్కెట్లు కేటాయించాయి. దీంతో ఆయా పార్టీల అధినాయకులు వ్యూహాలు రచిస్తూ ప్రచారానికి పదును పెడుతున్నారు. ఎన్నికల కమీషన్ 2023 అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చింది. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన అప్పటి నుండే జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్ నియోజకవర్గంలో ప్రచారాలు మొదలు పెట్టినారు. కాని బిజెపి అధిష్టానం టిక్కెట్ కేటాయింపులో కొంత ఆలస్యం అయింది.



2 లో..

## కాళేశ్వరం ప్రాజెక్టుకు
# భవిష్యత్తు లేకుండా చేసింది కేసిఆర్

కమీషన్లకు కక్కుర్తి పడి తెలంగాణ పరువు తీశాడు

అవినీతిపై సిబిఐ ద్వార సమగ్ర దర్యాప్తు జరగాలి

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**మంథని - ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల డబ్బులను కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో కమీషన్లకు కర్కుర్తిపడి జేబులు నింపుకుని ప్రాజెక్టును గంగపాలు చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన అవినీతిపైన సమగ్ర దర్యాప్తు సిబిఐ ద్వార జరిపించాలని కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మంథని నియోజకవర్గంలోని భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ ప్రాజెక్టును ఆయన బిజెపి నాయకులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కుంగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు.

## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ
# సక్రమంగా నిర్వహించాలి

2లో...

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** నామినేషన్ల ప్రక్రియను సక్రమంగా జరిగే విధంగా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం రామగుండంలోని జ్యోతినగర్ జడ్పిహెచ్ఎస్ టిటిఎస్ వద్ద ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ కాన్ పరిశీలించారు.

## సమీకృత కంట్రోల్ రూం, మీడియా సెంటర్‌ను
# పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు



16 లో..

# జగిత్యాల నియోజకవర్గంలో త్రిముఖ పోటీ

మొదటి పేజీ తురువాయి..

కారణం బిజెపిలో ఆశావాహులు ఐదుగురు ఉండడంతో ముదుగంటి రవిందర్ రెడ్డి, వైద్యులు ఎడమల శైలేందర్ రెడ్డి, వైద్యురాలు బోగ శ్రావణి, లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన పన్నాల తిరుపతి రెడ్డి, రాయికల్ మండలానికి చెందిన పడాల తిరుపతిలు టికెట్‌కై తీవ్రంగా ప్రయత్నించారు. బిజెపి అధిష్టానం బిసి వర్గానికి అందులో మహిళకు ఇవ్వాలని నిర్ణయించడంతో వైద్యురాలు బోగ శ్రావణికి జగిత్యాల బిజెపి టికెట్‌ను కెటాయించారు. దీంతో బిజెపి టికెట్ కేటాయింపు ఆలస్యం కావడంతో ప్రచారం కొంత ఆలస్యంగా ప్రారంభం అయింది. జగిత్యాల నియోజకవర్గంలో 2,26635, మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళలు 1,17,315, పురుషులు 1,09,300 మంది తో పాటు 20 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారు. కాగా జగిత్యాల నియోజకవర్గంలో జగిత్యాల మున్సిపాల్టిలో 48 వార్డులు ఉండగా, జగిత్యాల రూరల్, జగిత్యాల అర్బన్ మండలంలో పాటు, రాయికల్, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి తాపర్తి జీవన్ రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి వైద్యులు సంజయ్ కుమార్, బిజెపి అభ్యర్థి వైద్యురాలు బోగ శ్రావణిలు ఉదయం, మద్యాహ్నం సాయంత్రం ప్రచారాలు వె ఃదలు పెట్టారు. ఉదయం వేళలో మండలంలోని గ్రామాలు తిరుగుతూ రైతులను , మహిళలను కలుస్తు ఆయా పార్టీల ప్రవేశ పెట్టిన మెనిపెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తు ప్రచారాలు చేస్తున్నారు. సాయంత్రం వేళలో జగిత్యాల పట్టణంలోని వార్డులలో ప్రచారాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సతిమణి రాదిక, పట్టణంలో ప్రచారం నిర్వహిస్తుండగా, ఎమ్మెల్సి జీవన్ రెడ్డి, మరదలు మాజి మున్సిపల్ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మి తోపాటు జీవన్ రెడ్డి ముగ్గురు కోడళ్లు పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాలలో తీవ్రంగా ప్రచారం చేస్తు కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన 6 పథకాలను ప్రజలకు వివరిస్తు కాంగ్రెస్ కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. అంతే కాకుండా కొందరు అభ్యర్థులు మహిళ సంఘాలకు భూమి ఇవ్వడంతో పాటు , భవనాన్ని కట్టిస్తామని హమిలు ఇస్తున్నారు. జగిత్యాల రూరల్, అర్బన్, రాయికల్, సారంగాపూర్. భీర్‌పూర్ మండలాల్లోని గ్రామాలల్లో తీవ్రంగా ప్రచారాలు మొదలు పెట్టారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు పట్టణ అర్బన్, రూరల్ మండలాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేశారు. అంతే కాకుండా పట్టణంలో గ్రామాలలో పోటి పడి జాయినింగ్ చేసుకోగా, జయిన్ అయిన వారు సాయంత్రం లోపే మరో పార్టీలోకి వెల్లి జయిన్ అవుతున్నారు. నాయకుల ఒత్తిడితో యువకులు ఎ పార్టీలో జయిన్




కావలో అర్థం కాకా సతమత మవుతున్నారు. ప్రతి ఒక్కరు సైనికుని వలే పని చేస్తు, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు వాటి అమలు, ప్రజలకు తెలుపాలన్నారు. ఎన్నికల గడువు దగ్గర పడుతుండడంతో అభ్యర్థులలో అలజడి మొదలై ప్రచారాలు ముమ్మరం చేస్తున్నారు. పోటా పోటీలుగా వారి వారి మెనిపెస్టోల హామీలు వివరిస్తు ముందుకు సాగుతున్నారు. అంతే కాకుండా కొందరు ఇండిపెండెంట్లుగా నామి నేషన్ల వేయడానికి సిద్దగా ఉన్నట్లు సమాచారం. అంతే కాకుండా ఎన్నికల కమిషన్ నిబందనలు కట్టు దిట్టం చేయడంతో అభ్యర్థులు ప్రచారాలలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. కాగా రోజు రోజుకు ప్రచారాల వేడి ఎక్కువగానే పెరుగుతుండడంతో అభ్యర్థులు ఎత్తుకు పై ఎత్తులు వేస్తు మహిళలను, కులసంఘాలను, యువతను, నిరుద్యోగులను ఇలా ప్రతి ఒక్కరినీ కలుసుకుంటు ఓట్లు అభ్యర్థిస్తు ఎత్తుకు పై ఎత్తులు వేస్తు ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

# బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు మజ్లిస్ తంటాలు

మొదటి పేజీ తురువాయి..

**- హిందుత్వంతోనే గెలిచానని గర్వంగా చెబుతా - ఎంపీ బండి సంజయ్‌కుమార్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ పిరికిపందలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. బీజేపీని నేరుగా ఢీ కొనలేక ఆ ఇద్దరు నేతలు పరస్పర ఒప్పందంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ అంతటా ఎంఐఎం పార్టీ అభ్యర్థులను ప్రకటించి సత్తా చాటుతామని ప్రగల్భాలు పలికిన ఒవైసీ మాట తప్పి పిరికిపందలా పారిపోయారన్నారు. పాతబస్తీలోని 9 స్థానాలకే పరిమితమైన పిరికిపంద ఒవైసీ అని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఓట్లు, సీట్ల కోసం వావివరసలను మార్చేసి కేసీఆర్‌ను మాట అంటూ సంబోధిస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా బండి సంజయ్, శనివారం జూబ్లి నగర్‌లోని శ్రీరామ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కరీంనగర్ రూరల్ మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలానికి చెందిన రేగుల రమేష్, పూజల రాజేశం, ఆకుల శ్రీనివాస్ సహా పలువురు బీజేపీలో చేరారు. సమావేశానికి పెద్ద ఎత్తున హాజరైన రూరల్ మండల నాయకులు, పోలింగ్ బూత్ సభ్యులను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. కరీంనగర్‌లో బీజేపీ గెలవడం తథ్యమని ముఖ్యమంత్రి కేసీఆరే చెబుతున్నారని తెలిపారు. అందుకే బీఆర్ఎస్ అభ్యర్థికి చాలా రోజుల పాటు బి.ఫాం కూడా ఇవ్వలేదన్నారు. ఇది తెలిసే ఓట్ల కోసం, అసెంబ్లీ సీటు కోసం ఎంఐఎం టోపీ పెట్టుకుని దారుస్సలాం పోయి ఒవైసీకి మోకరిలిన చరిత్ర బీఆర్ఎస్ అభ్యర్థిదన్నారు. కరీంనగర్ అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కరీంనగర్‌లో 30 సీట్లు ఎంఐఎంకు కేటాయించి గెలిపించడంతోపాటు మేయర్ పదవిని కూడా పార్టీకే కేటాయించేందుకు అంతర్గతంగా ఒప్పదండం కుదుర్చుకున్నారని ఆరోపించారు. గులాబీ జెండాను పక్కనపెట్టి పచ్చ జెండా పట్టుకుని పచ్చటోపీ పెట్టుకుని మసీదులకు పోయి నమాజ్ చేస్తున్నారాని విమర్శించారు. నేను ఏనాడూ ఓట్ల కోసం దిగజారలే. నేను కూడా ఆయన మాదిరిగా పచ్చటోపీ పెట్టుకుని, పచ్చ జెండాను పట్టుకుని



మసీదులకు వెళ్లి ఉంటే 2014, 2018 ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే అయ్యేవాడినన్నారు. కానీ ఆ పనిచేయలేదని, ఓట్ల కోసం దిగజారుడు రాజకీయాలు చేయలేననీ, హిందూ ధర్మం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తున్నానీ సంజయ్ అన్నారు. నేను గెలిస్తే హిందుత్వ సిద్ధాంతంతో గెలిచిన ఎమ్మెల్యే అని గర్వంగా చెప్పుకుంటా అని స్పష్టం చేశారు. తెలంగాణలో 12 శాతం ఉన్న ముస్లింలను ఓటు బ్యాంకుగా మార్చి పాతబస్తీలో ఎంఐఎం సీట్లను గెలుచుకుంటుంటే, 80 శాతం ఉన్న హిందూ ఓటర్లను ఏకం చేసి ప్రభుత్వాన్ని ఎందుకు ఏర్పాటు చేయకూడదని ప్రశ్నించారు. పాతబస్తీలో సభ పెడితే నా భార్యను చంపేస్తామన్నారు. నా పిల్లలను కిడ్నాప్ చేస్తామని కొంతమంది ఆనాడు అన్‌నౌన్ నెంబర్ నుండి ఫోన్ చేసి బెదిరించినప్పటికీ, పాతబస్తీలో వేలాది మంది సభ పెట్టి కాషాయ జెండా సత్తా చాటిన్నారు. ఒకనాడు పాతబస్తీలో భాగ్యలక్ష్మి ఆలయం ఎక్కడుందని హేళన చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలను అదే బాగ్యలక్ష్మి ఆలయం వద్దకు రప్పించి పూజలు చేసేలా చేసిన ఘనత బీజేపీదే అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంఐఎం అధినేత ఒవైసీ పిరికిపందలనీ, బీజేపీని నేరుగా ఢీ కొట్టలేక పరస్పర ఒప్పందంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారనీ అన్నారు. తెలంగాణ అంతటా పోటీ చేస్తామని ప్రగల్భాలు పలికిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ యూ టర్న్ తీసుకుని పారిపోయిండనీ, పాతబస్తీలోని 9 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైండనీ ఎద్దేవా చేశారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**ఎన్నికల కమీషన్ ఎన్నో రకాల సౌకర్యాలు కల్పిస్తుంది, వాటిని వినియోగించుకోవాలి**

**అదనపు కలెక్టర్, డిప్యూటీ ఎన్నికల అధికారిణి బిఎస్ లత**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు భారత ఎన్నికల కమీషన్ పలు రకాల సౌలభ్యాలు కల్పిస్తున్నదని, వాటిని సద్వినియోగపరుచుకోవాలని అదనపు కలెక్టర్, డిప్యూటీ ఎన్నికల అధికారిణి బిఎస్ లత అన్నారు. శనివారం రోజున కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్నదని 12 శాఖలలోని ఉద్యోగులు, ప్రతినిధులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు భారత ఎన్నికల కమీషన్ అనుమతించడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించుకునేందుకు 12డి ఫారంలో పూర్తి వివరాలతో ఆయా శాఖల నోడల్ అధికారులకు ఈనెల 6 లోగా సమర్పించాలని సూచించారు. సంబంధిత శాఖల నోడల్ అధికారులు వారి పరిధిలోని శాఖల నోడల్ అధికారులు వారి పరిధిలోని ఉద్యోగులు, ప్రతినిధులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రోత్సహించాలని సూచించారు. పోలింగ్‌బూత్‌లకు వెళ్లలేని, ఉద్యోగరీత్యా బూత్‌లలో ఓటు వేసేందుకు వెళ్లలేని వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించే వివరాలపై నోడల్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. శ్రీధర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్టుకు భవిష్యత్తు లేకుండా చేసిన కేసిఆర్

మొదటి పేజీ తురువాయి..



అనంతరం ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ ప్రాజెక్టుపైన సమగ్ర విచారణ జరిపించాలని తాము జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర షకావత్‌కు లేఖ రాయటం జరిగిందన్నారు. తాము రాసిన లేఖకు స్పందించిన మంత్రి నేషనల్ డ్యాం సేఫ్టీ నిపుణుల బృందం పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ నివేదికపైన కేంద్ర ప్రభుత్వం స ్పందించటం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కేవలం కమీషన్లకు కక్కుర్తిపడి నాణ్యతలేకుండా ప్రాజెక్టును నిర్మాణం చేశారని ఈ ప్రాజెక్టుకు లక్షకోట్ల ప్రజాధనాన్ని వృధా చేసాడన్నారు. కేంద్ర ప్రభుత్వం అడిగిన 27 అంశాలకు సంబంధించిన వివరాలు ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. దీన్ని బట్టి చూస్తే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి చెప్పకనె కెసిఆర్ చెపుతున్నాడన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన వెంటనే కెసిఆర్ కుటుంబం మింగిన అవినీతి సోమ్మును తిరిగి ప్రజలకుచేరే విధంగా చూస్తామన్నారు. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు పైన సిబిఐ సంస్థద్వార విచారణ కోరాలని సిబిఐ ద్వార విచారణ జరుగుతే అసలు అవినీతి పరుల బండారం బయట పడుతుందన్నారు. ప్రజల సోమ్ముతో నిర్మించిన ప్రాజెక్టు భవిష్యతు్త అంధకారంలో పడిపోయిందన్నారు. పిల్లర్లకు పగుళ్లు వచ్చి ప్రాజెక్టు రోజురోజుకు కుంగిపోతుందన్నారు. కేవలం మేడిగడ్డ ప్రాజెక్టే కాకుండా దీనికి అనుసంధానమైన అన్నారం సరస్వతీ బ్యారేజీ నుండి కూడ బుంగల ద్వార నీరు లీకేజీ అవుతుందన్నారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి అవినీతి మయంగా మారిందన్నారు. దీనికి ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ ప్రాజెక్టు నిర్మాణం జరిపితే భవిష్యత్తు ఉండదని ఇంజనీర్లు ఎంత చెప్పినా వినకుండా కెసిఆర్ తానే స్వంత నిర్ణయాలు తీసుకుని రికార్డుల కోసం పెద్ద ఇంజనీరులాగా నిర్మాణం చేయించి నేడు కాళేశ్వరం ప్రాజెక్టుకు భవిష్యత్తు లేకుండా పోయిందన్నారు. తొలుత మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిన పిల్లర్లను ఆయన బిజెపి ఎన్నికల కమిటి చైర్మన్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, మంథని బిజెపి అభ్యర్థి చందుపట్ల సునీల్‌రెడ్డి, భూపాలపల్లి బిజెపి అభ్యర్థి కీర్తి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

**పోలీసుల భారీ బందోబస్తు...** మేడిగడ్డ బ్యారేజీని పరిశీంచటానికి కేంద్రమంత్రి బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి శనివారం మేడిగడ్డకు రావటంతో పోలీసులు ముందుజాగ్రత్త భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాహూల్‌గాంధీ మేడిగడ్డకు వచ్చిన సందర్భంగా కార్యకర్తల హంగామా చేయటంతో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని భావింవిన పోలీసులు ముందుజాగ్రత్తగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి

మొదటి పేజీ తురువాయి..

శనివారం రామగుండంలోని జ్యోతినగర్ జడ్పిహెచ్ఎస్ టిటిఎస్ వద్ద ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ కాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టంగా నామినేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలని, నామినేషన్ ప్రక్రియలో పని చేస్తున ్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని శ్రద్ధతో పరిశీలించాలని, నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పల్లె వెలుగులో పటిక బెల్లం పట్టివేత

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** కామారెడ్డి నుండి కరీంనగర్ వైపు వెలుతున్న పల్లె వెలుగు బస్సులో నిబంధనలకు విరుద్ధంగా 15కేజీల పటిక బెల్లంను పోలీసులు శనివారం పెద్దమ్మ స్టేజి వద్ద పట్టుకున్నారు. పటిక బెల్లం ఎవ్వరిదని ప్రయాణికులను అడిగితే ఎవ్వరూ సమాధానం ఇవ్వకపోవడంతో దానిని చెక్ పోస్టు వద్దకు తీసుకువచ్చి అక్కడే ఉన్న ఎన్నికల వ్యయపరిశీలకులు మణిగండస్వామికి తెలిపి అప్పజెప్పారు. పటిక బెల్లంను పరిశీలించిన అధికారి సీజ్ చేశారు.



# అభివృద్ధి పథంలో మండలాన్ని ముందు ఉంచుతా

**-పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం**
**-వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ**

కోనరావుపేట,ప్రభాతవార్త



మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందు తీసుకవెళ్లుతానని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. శనివారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి, గొల్లపల్లి, వెంకట్రావుపేట, ఎగ్లాస్‌పూర్, శివంగాలపల్లి, కోనరావుపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలను చూసి, సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేస్తారని అన్నారు. యువత భవిష్యత్తు బాగుండాలని మంత్రి కేటీఆర్ ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ఉపాధి అవకాశాలు తీసుకవస్తున్నాడని అన్నారు. ఇప్పటికే వలసులు ఆగిపోయి, స్వరాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ముందుకు వస్తున్నానని, ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే, కోనరావుపేట మండలాన్ని ఉహించని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.

### ఏకగ్రీవ తీర్మానం చేసి పలు సంఘాలు

ఈ నెల 30న నిర్వహించే శాసన సభ ఎన్నికలకు తమ సంపూర్ణ మద్ధతు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకే ఉంటుందనీ గొల్లపల్లి(నిమ్మపల్లి)గ్రామస్తులతో పాటు వెంకట్రావుపేట గ్రామంలోని వృద్దుల సంఘం, దివ్యాంగుల సంఘం,గ్రామాభివృద్ధి కమిటీ, రజక సంఘాలతో పాటు కుల సంఘాల సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. అనంతరం తీర్మాణం చేసిన సంఘ సభ్యులకు చల్మెడ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పల్లం లక్ష్మణ్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అతని కుటుంబ సభ్యులను చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట జడ్పీ చైర్ పర్సన్ అరుణ, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఎంపీపీ చంద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు మనోహర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేను సైతం-మీ విజయం కోసం జీవన్‌రెడ్డికి రూ.10 వేలు విరాళం ఇచ్చిన వీరాభిమాని

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నేను సైతం మీ విజయం కోసం అంటూ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్‌రెడ్డి ఎన్నికల ఖర్చు కోసం జగిత్యాల అర్బన్ మండల తిమ్మా పూర్‌కు చెందిన జీవన్‌రెడ్డి వీరాభిమాని అలిశెట్టి అజయ్ శనివారం జీవన్‌రెడ్డిని ఆయన ఇంట్లో కలిసి రూ.10 వేలు విరాళం అందజేశారు. తన వంతుగా ఉడతాభక్తిగా ఎన్నికల కోసం అందజే శామని,జీవన్‌రెడ్డి కోసం విరాళం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. జీవన్‌రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి అజయ్‌ను అభినందించారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు.

## మృతుడు చిలుక వినోద్ కుటుంబానికి అర్థిక సాయం అందజేయం ఎంతో సంతృప్తినిచ్చింది

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

తాను మాటిచ్చిన విధంగానే మృతుడు చిలుక వినోద్ కుటుంబానికి రూ.50వేలను ఆర్థిక సాయం అందజేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని రుద్ర శ్రీనివాస్ తెలిపారు. వివరాళ్ళోకి వెళితే.. మెట్‌పల్లి పట్టణానికి చెందిన చిలుక వినోద్ ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్ళి విధులు నిర్వహిస్తుండగా గత రెండు నెలల క్రితం విధులు నిర్వహిస్తుండగానే వినోద్ గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లో మృతి చెందాడు. కాగా మృతుడు వినోద్‌కు ఇద్దరు ఆడపిల్లలుండగా పెద్ద కూతురు ఎనిమిదవ తరగతి చదువుతుండగా తండ్రి చితికి నిప్పు పెట్టింది. ఈ ఉదార సంఘటనను పద్మశాలి నాయకుడు వంశీ వాట్సాప్ గ్రూపులో పెట్టడంతో స్పందించిన నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన రుద్ర శంకర్ వారి కుటుంబానికి రూ.50వేలు అర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చాడు. ఈ నేపథ్యంలో ఇటీవల మెట్‌పల్లి మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మృతుడు కూళ్ళు పేరున ఫిక్స్ డిపాజిట్ చేసిన రూ.50వేల బాండ్లను అందజేశారు. శనివారం రుద్ర శ్రీనివాస్ 'ప్రభాతవార్త' తో మాట్లాడుతూ ఆర్థిక సాయం అందించాలంటే కులం, మతం అవసరం లేదని సాయం అందించడంలో ఎంతో ఆనందం లభిస్తుందని అది తనకు లభించిందన్నారు. కాగా ఇట్టి ఆర్థియ సాయం పట్ల పద్మశాలి సంఘం నాయకులు శాలువతో ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఆయా కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, సభ్యులు సత్యం, ఆనంద్, నాగరాజు, ఆన్నారపు వంశీ, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.



## అభివృద్ధి దిశగా బిఆర్ఎస్‌లో చేరడం పట్ల ఖుతుబోద్దిన్ హర్షం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

కాంగ్రెస్ పట్టణాధ్యక్ష పదవికి రాజీనామా చేసి ఇటీవల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సమక్షం లో బిఆర్ఎస్ పార్టీలో చేరడం అభివృద్ధి దిశగా పయనిస్తున్నానని ఇట్టి విషయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మైనార్టీ నాయ కుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ జావేద్‌తో చేరగా ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీ కండువ కపి ్ర పార్టీలోకి ఆహ్వానించడం పట్ల ఎంతో సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పిస్తూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.

## తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం భీమరిపల్లి గ్రామానికి చెందిన రంగు రాయమల్లు (58) శనివారం వృత్తిలో భాగంగా గీతా కార్మికుడు తాటిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు చెట్టు నుండి జారి కింద పడడంతో అక్కడికక్కడే మరణించాడు. గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే రాయమల్లు విగతాజీవిగా పడి ఉండడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల అర్తనాదాలతో కన్నీరు మున్నీరై విలపించారు. మరణించిన గీత కార్మికునికి ప్రభుత్వం వెంటనే స్పందించి మరణించిన గీతా కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా వెంటనే అందజేయాలని సర్వాయిపాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు రాజేష్ గౌడ్, ఓదెల మండలం అధ్యక్షుడు నల్లగొండ వెంకటేష్ గౌడ్, సంఘం నాయకులు కోరారు.

## ప్రచారం నిర్వహిస్తున్న ఆరెపల్లి మోహన్

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలోని అంబాల్‌పూర్ గ్రామంలో ఇంటింటికి మానకొండూరు అసెంబ్లీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరెపల్లి మోహన్ నిప్పులు చెరిగారు. అంబాల్‌పూర్ గ్రామంలో వర్షాలు పడితే మురికి వాటర్ తాగున్నారని, వెంటనే వాటర్ ప్లాంట్ వేయాలని ఎన్నోసార్లు గ్రామంలో ప్రజలు ఎమ్మెల్యేను అడిగినా కూడా ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. గ్రామంలో రోడ్లు, పాఠశాల భవనాలు, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనాలు, ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మాడ వెంకట్ రెడ్డి, అలివేలు సమ్మిరెడ్డి, దొంగల రాములు, గూళ్ళ రాజ్ , నూనె సతీష్, కాంతాల రాజిరెడ్డి, జంగ జైపాల్, మండల నాయకులు ఏనుగుల అనిల్, బుడిగే నరేష్, రావణవేని కుమార్, రావణవేని గట్టయ్య, కనకం సాగర్, రమేష్, తిరుపతి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రలోబాలకు దూరంగా ఉండేలా ఓటర్లను చైతన్యపరిచి ఓటింగ్ శాతం పెంచాలి

**-స్లిప్ మోడల్ అధికారి లక్ష్మీనారాయణ**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ప్రలోబాలకు దూరంగా ఉండేలా ఓటర్లను చైతన్యపరిచి ఓటింగ్ శాతం పెంచే బాధ్యత ఆర్పి, మెప్మా అధికారులపై ఉందని స్లిప్ మోడల్ అధకారి లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆర్పి, మెప్మా అధికారులకు నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సు సమావేశంలో జిల్లా ఉన్నతాదికారి, స్లిప్ మోడల్ అధికారి మాట్లాడుతూ నూతన ఓటర్లు జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని పట్టణాలలో ఓటింగ్ శాతం తగ్గిందని గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా ఉందని పట్టణ ప్రజలను చైతన్యపరిచి ఓటింగ్ శాతం పెంచే విధంగా కృషి చేయాలన్నారు. అలాగే వివిధ పార్టీ నాయకులు ప్రజలకు చూపే ఆయా ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఉండేలా చైతన్యపరిచి అవగాహన చేయాలన్నారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగి ఓటును అమ్ముకోవద్దని ఓటు వేయడం సామాజిక బాధ్యత అని ప్రతి పౌరుడుకి నీతి నిజాయితీగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియపరుస్తూ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, ఎవో మెప్మా సునీత, డిఎంసి, సిరిసిల్ల శ్రీనివాస్, రవీంధర్, ఏఈ అరుణ్, ఆర్పి మెప్మా, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, కోమటికొండాపూర్ గ్రామాలలో బిజెపి పార్టీ మండలాధ్యక్షుడు బట్టు జకరయ్య ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ఆయా బూత్‌లలో ఇంటింటికి తిరుగుతూ భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కోరుట్ల ఎమ్మెల్యేగా దర్మపురి అర్వింద్ పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఇంచార్జి గుంటుక సదాశివ్, ఉప్పులూటి రాజన్న, మామిడాల ప్రసాద్, రఘురాంగౌడ్, దశరథ్‌గౌడ్, నాయకులు సుంచు రణధీర్, వెంకటేష్‌యాదవ్, దగ్గుల ఆశోక్, బిజెవైఎం మండలాధ్యక్షుడు బోడ నవీన్‌రెడ్డి, కిషాన్‌మోర్చ అధ్యక్షుడు గడ్డం సంజీవ్‌రెడ్డి, ఇల్లెందుల తిరుమలచారి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్‌లైన్‌లో సైతం విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

**-ఇబ్రహీంపట్నం సబ్ ఇంజనీర్ రాజేష్**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారులు అన్‌లైన్‌లో సైతం విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని ఇబ్రహీంపట్నం సబ్ ఇంజనీర్ రాజేష్ తెలిపారు. శనివారం మండలంలోని గోధూర్, తిమ్మాపూర్, యామాపూర్, వేములకుర్తి, బర్తిపూర్, మూలరాంపూర్ గ్రామాలలో ఆయా గ్రామాల విద్యుత్ అధికారులు సాంబమూర్తి, భూమేశ్వర్, కొలిపాక రాజు, శ్యామ్‌లతో కలిసి గ్రామాలలోని ప్రధాన కూడలిలలో రైతులకు, విద్యుత్ వినియోగదారులకు, గ్రామస్థులకు విద్యుత్ బిల్లుల చెల్లింపులపై అవగాహన కల్పించారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం సబ్ ఇంజనీర్ రాజేష్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు ప్రతినెల తాము వాడుతున్న ప్రతినెల తాము వాడుతున్న విద్యుత్‌ను సంబంధించిన బిల్లు ఫోన్‌పే, గూగుల్‌పే, పెటియం తదితర యాప్‌ల ద్వారా అన్‌లైన్‌లో డబ్బులు చెల్లించే వెసులుబాటుకు వినియోగదారులకు విద్యుత్ శాఖ తీసుకవచ్చిందని అవగాహన కల్పించారు. రైతులు రాధారపు దేవదాస్, మాలెపు శంకర్, రాధారపు లింగం, ఎర్రోజి లక్ష్మి నారాయణ, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు నా వాగ్దానం.. నెరవేర్చా

**- ఎంపీ ధర్మపురి అరవింద్**
**-బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం**
**-షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం**

కోరుట్ల, ప్రభాతవార్త



నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో పసుపు బోర్డు తెస్తానని నా స్వంతగా వాగ్ధానం చేశారని, ఇచ్చిన వాగ్ధానాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో ప్రకటించి, ప్రకటించిన మరుసటి రోజే గెజిట్ తీసుకువచ్చామని కోరుట్ల బీజేపీ అభ్యర్థి, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు. పట్టణంలోని చిన్నతోట వార్డులో ఏర్పాటు చేసిన బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ఈ నెల 3న నిర్వహించిన సభకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కోరుట్ల సమస్యలపై మాట్లడలేదన్నారు. చక్కెర ఫ్యాక్టరీని తెరుపించాలని కోరుతూ రైతులు 2015డిసెంబర్లో రిలే నిరాహార దీక్ష చేపడితే సంఘీభావం తెలిపామన్నారు. మెట్‌పల్లిలో ప్రకటించిన విధంగా ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ నుండి బోధన్ షుగర్ ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర చేస్తానని, తెలిపి 11రోజుల పాటూ పాదయాత్ర చేశామన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మూతబడిన చెరుకు ఫ్యాక్టరీలను తెరిపించి నడుపుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రణాళిక ఉందని, చక్కెర నుండి వచ్చే ఉత్పత్తులను తయారు చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. రైతుల 40ఏళ్ల కలను నెరవేర్చి రైతుల మీద ఉన్న చిత్తశుద్ధితోనే పసుపు బోర్డును మోదీ ప్రకటించి గెజిట్ తెచ్చామన్నారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సింగరావు ముఖ్యమంత్రి కేసీఆర్ మనిషేనన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ నుండి ఒక అభ్యర్థి ఉంటే బీఆర్ఎస్‌లో ఇద్దరు అభ్యర్థులు సంజయ్‌కుమార్, నర్సింగరావులు ఉన్నారన్నారు. ఈ ఇద్దరి వ్యక్తులను చిత్తుగా ఓడించి తనను గెలుపించాలన్నారు. డిసెంబర్ 3న రిజల్ట్ పూర్తియి వెంటనే 4న కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన అభ్యర్థులంతా బీఆర్ఎస్‌లో చేరుతారన్నారు. తమ పార్టీ వద్ద అయిస్కాంతం ఉందని, ఆ అయిస్కాంతంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. నర్సింగరావు గత మూడు నెల కింద తనను కలిసి బీజేపీలోకి వస్తామని తెలిపితే ఆహ్వానించామని, కోరుట్ల టికెట్ ఇస్తే వస్తానని తెలిపాడని, నా చేతుల్లో లేదని తెలపడంతో కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్టు తెచ్చుకున్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామన్నారు. చెరుకు ఫ్యాక్టరీల మూసివేతలో బీఆర్ఎస్ ఎంత పాత్ర వుందో కాంగ్రెస్‌కు అంతే పాత్ర ముందని, ఈ ఎన్నికల్లో రైతులు మోసపోద్దన్నారు. ఈ ప్రాంతంలో షుగర్ ఫ్యాక్టరీయే కాకుండా ఈ ప్రాంతంలో మామిడి ప్రాసెసింగ్ యూనిట్, పసుపు శుద్ధి కార్మగారాలు వస్తాయన్నారు. ప్రణాళికతో నడిపే ప్రభుత్వాలకు అండగా నిలువాలన్నారు. బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కావాలంటే రాష్ట్రంలో, దేశంలో బీజేపీ రావాలన్నారు. తాను కుల రాజకీయాలు బీజేపీ ప్రభుత్వం చేయదని, ముస్లీం సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో అండగా ఉందని, ముస్లీంలకు ఇళ్లు కట్టించామని, అయిస్మాన్ భారత్ వైద్యం అందించామన్నారు. ముస్లీం వార్డుల్లో సైతం ప్రచారాలు చేసి వారి ఓటును అభ్యర్థిస్తామని, వారి నుండి ఓట్లు రాబట్టుకుంటామన్నారు. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తాను బరిలో ఉన్నానని, భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. అనంతరం పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ భర్త కస్తూరి లక్ష్మీనారాయణలతో పాటూ పలువురు బీజేపీ నాయకులు ఎంపీ అరవింద్ సమక్షంలో బీజేపీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, కోరుట్ల ఇంచార్జీ యాదగిరి బాబు, పట్టణాధ్యక్ష, కార్యదర్శులు దాసరి రాజశేఖర్, పోతుగంటి శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ శీలం వేణుగోపాల్, మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్ణిమ చౌదరి, మహిళా అధ్యక్షురాలు ఐలాపురం పద్మలతో పాటూ బీజేపీ, బీజేవైయం, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

### ధర్మపురి అరవింద్ ప్రచారం

బీజేపీ ప్రచారంలో భాగంగా పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులను కలిశారు. ఆర్యవైశ్య సంఘ మహిళలు సంఘ సభ్యులు ఎంపీ అరవింద్‌కు ఘన స్వాగతం పలికి వీరతిలకం దిద్దారు. ఇంటింటా తిరుగుతూ ఈ సారి ఎన్నికల్లో తనను గెలుపించాలని కోరారు.

## నేత్రదాత రవీందర్ రెడ్డి సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం చిన్న కొమిరె గ్రామస్తుడు నేత్రదాత పచ్చిక రవీందర్ రెడ్డి సంస్మరణ సభను వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన బంధు మిత్రులకు అవయవ శరీర దానంపై అవగాహన కల్పించారు. నేత్రదాత తండ్రి రాజిరెడ్డి, తల్లి సుగుణ, భార్య మౌనిక, కుమారులు స్నేహరెడ్డి, అద్వైత్ రెడ్డి లకు ముఖ్య అతిధిగా కాల్వ శ్రీరాంపూర్ జడ్‌పిటిసి వంగల తిరుపతి రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికను అందజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాగిణి రవీందర్ రెడ్డి, క్యాతం మల్లేశం, బి. సంతోష్, నిఖిల్, అల్లం సతీష్, రామ్ రెడ్డి, కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో జరిగిన బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం,మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై శనివారం ప్రసంగించిన ధర్మపురి నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి ఎస్ కుమార్.ఈ సందర్బంగా మాట్లాడుతూ 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా పెరిగిందని,ఇంటికో ఉద్యోగం అన్న కెసిఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని అన్నారు.రైతులకు ఉచిత ఎరువులు,కిసాన్ యోజన పథకం ద్వారా ఆర్థిక సాయం,నిరుపేదలకు ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు,ఆయుష్మాన్ భారత్,ముద్రా యోజన తదితర పథకాలతో పాటు బేటి పడావో,బేటి బచావో,సుకన్య సమృద్ధి యోజన కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి గొల్లపల్లి మండల అధ్యక్షులు కట్ట మహేష్,అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం,జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,ఎస్సీ మెర్చా రాష్ట్ర కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్,అసెంబ్లీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొండ్ర మల్లారెడ్డి,యువమోర్చా కన్వీనర్ కొక్కు లక్ష్మణ్,బిజెపి దళితమోర్చా జిల్లా అధికార ప్రతినిధి బరిగెల భూమన్న,అసెంబ్లీ మహిళా మోర్చా కన్వీనర్ అంజలి,మండల అధ్యక్షులు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ నిర్వహిస్తే చర్యలు తప్పవు

సైదాపూర్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండల కేంద్రంలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మిన, బెల్ట్ షాపులు నిర్వహించిన చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని ఎస్ఐ జన్ను ఆరోగ్యం హెచ్చరించారు. సైదాపూర్ మండలంలో శనివారం ఎస్ఐ జన్ను ఆరోగ్యం తన పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా సైదాపూర్ - హుజురాబాద్ ప్రధాన రహదారిలోని జాగిరిపల్లి గ్రామ శివారులో అనుమానాస్పందంగా ఒక వ్యక్తి వెహికిల్ పై మూట సంచితో వెళ్తుండగా అతనిని ఆపి చెక్ చేయగా అతని వద్ద 2.43 లీటర్ల మద్యం దొరికిందని, దాని విలువ రూ. 2249 ఉంటుందని తెలిపారు. విచారించగా అతను ఎల్లంపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన రాజయ్య బెల్ట్ షాపు నిర్వాహకుడిగా గుర్తించామని, అతనిని పోలీస్ స్టేషన్‌కు తరలించి సైదాపూర్ ఎమ్మార్వో ముందు బైండోవర్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ జన్ను ఆరోగ్యం మాట్లాడుతూ.... మద్యం అమ్మిన, బెల్ట్ షాపులు నిర్వహించిన చట్టపరమైన చర్యలకు గురవుతారని తెలిపారు.

# కోరుట్ల వార్త



## రెండో రోజు ఒక నామినేషన్ దాఖలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో శనివారం ఒక నామినేషన్ దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్ తెలిపారు. సమాజ్ వాదీ పార్టీకి చెందిన ఎండి.రషీద్‌ఖాన్ నామినేషన్ దాఖలు చేశారు. మొదటి రోజు 3వ తేదిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా ముత్యం రఘు నామినేషన్ దాఖలు చేశారు. దీంతో రెండు రోజులకు 2నామినేషన్ దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద వంద మీటర్లలోపు 144సెక్షన్ అమలులో ఉందని, నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు 4గురు వ్యక్తులు మాత్రమే అనుమతించబడుతుందన్నారు.

## కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కథలాపూర్, ప్రభాతవార్త




పేదరిక నిర్మూలన ఆధ్వర్యంలో మండలంలోని పోతారం, కథలాపూర్, దూలూర్, బొమ్మెన, తక్కళ్లపల్లి, సిరికొండ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీయం నరహరి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కేంద్రాల్లో అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజేందర్, విజయనిర్మల, వీఓఏలు, గ్రామ సంఘ అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొని మృతి చెందిన శివరాం

కోరుట్ల, ప్రభాతవార్త

మండలంలోని నాగులపేట్ గ్రామానికి చెందిన కమ్మరి శివరాం అనే వ్యక్తి అతివేగంగా వెళ్లి చెట్టును ఢీకొని మృతి చెందినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం ఈ నెల 3న ఉదయం పనిమీద కోరుట్ల వచ్చి తిరిగి సాయంత్రం ఇంటికి అందాద రాత్రి 10గంటల ప్రాంతంలో మోటర్ సైకిల్ మీద వెళ్తున్న క్రమంలో ఎకీన్‌పూర్‌లో అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎస్ఎస్ఆర్ పెట్రోల్ పంపు ఎదురుగా ఎడమవైపు చెట్టును గుద్దుకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు వివరించారు. మృతుని భార్య కమ్మరి మాధురి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అయోధ్య పట్నంలో జువ్వాడి కృష్ణారావు ప్రచారం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అయోధ్యపట్నంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఓటు వేసి గెలిపించాల్సిందిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారెంటీ పథకాల కార్డులను కృష్ణారావు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తలాపున గోదావరి ఉన్నప్పటికీ తాగునీటికి ఇబ్బందే

**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురిలో గోదావరి నది తలాపున ఉన్నప్పటికీ ధర్మపురి ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తాగునీటి సమస్య పరిష్కారం కోసం అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శనివారం తన ఎన్నికల నామినేషన్ దాఖలు వేయగా, నామినేషన్ చేసిన అనంతరం స్థానిక నంది విగ్రహం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మపురి క్షేత్రంలో కాంగ్రెస్ హాయంలోనే చేసిన అభివృద్ధి పనులే తప్పా బారాసా ప్రజా ప్రతినిధులు కొత్తగా చేసిన అభివృద్ధి ఏమి లేదని ఆరోపించారు. ధర్మపురికి ఇంత వరకు బస్సు డిపోను సైతం తీసుకురాలేదని, అలాగే పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించే విషయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎందుకు స్పందించలేదని ఆరోపించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ ధర్మపురిలో సమస్యలు పరిష్కరించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# జగిత్యాల వార్త



## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి విశ్రాంత ఉద్యోగుల మద్దతు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో విశ్రాంత ఉద్యోగులతో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమావేశం అయ్యారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. కేంద్రంతో సమానంగా విశ్రాంత ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం డిఎ చెల్లించాలని విశ్రాంత ఉద్యోగులు కోరారు. మా సమస్యలు పరిష్కరించాలని మీ వెంటే ఉంటామని జీవన్‌రెడ్డికి వారు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చేందుకు వచ్చిన విశ్రాంత ఉద్యోగులకు జీవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. విద్యావైద్యం రాజ్యాంగం కల్పించిన హక్కు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్య సేవలు అందిస్తాం. విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు విధానపరమైన చర్యలు చేపడుతాం. ప్రతినెల ఒకటో తారీఖు నాడు వేతనాలు చెల్లించే చర్యలు చేపడతామన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి ఏక మొత్తంగా పెండింగ్‌లో ఉన్న డిఎలు చెల్లిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజలు రాష్ట్రంలో ప్రభుత్వ మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో ప్రత్యామ్నాయం కాంగ్రెస్ వైపు మాత్రమే కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీకి మద్దతు తెలిపి కాంగ్రెస్ విజయంలో భాగస్వాములు కావాలని విశ్రాంతి ఉద్యోగులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అభ్యర్థించారు.

# ఎస్సీ వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలి

**విశ్వరూప మహాసభ కరపత్రం ఆవిష్కరణ**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో ఈనెల 11 జరుగనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం కోరారు. శనివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఎంఎస్పీ, ఎమ్మార్పిఎస్, ఎంజెఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగారాం మాట్లాడుతూ ఎస్సీలలో ఉండే 59, ఉపకులాలకు విద్య, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం సమాన వాటా పంపిణీ జరగాలంటే ఎస్సీ వర్గీకరణ తప్పనిసరి జరగాలన్నారు .దీనికై మందకృష్ణ మాదిగా 29 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం జరుపుతున్నారని అన్నారు. నవంబర్ 11న లక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభను నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముఖ్య అతిథిగా వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు, కో కన్వీనర్ బెజ్జంకి సతీష్, ఎమ్మార్పిఎస్ జిల్లా ఇంచార్జీ సురుగు శ్రీను, కోకన్వీనర్ బలవంతుల సురేష్, జగిత్యాల నియోజకవర్గ కన్వీనర్ బోనగిరి కిషన్, ఎమ్మార్పిఎస్ ఎంఎస్పి నాయకులు లక్ష్మిరాజ్యం, దయ్యాల అనుమంతు, బంగారు ప్రమోద్, కుంటాల శ్రీనివాస్, పెంబట్ల మీసాల సాయిలు, చిర్ర లక్ష్మణ్, న్యాయవాది నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఎంపిక పోటీలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



మినీ స్టేడియంలో జిల్లాస్థాయి పాఠశాలల అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు టెన్నికాయిట్, బాల్ బ్యాడ్మింటర్ ఎంపిక పోటీలను నిర్వహించినట్లు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మిరాం నాయక్ తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులను ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల నిర్వహణలో పిఈటిలో విశ్వప్రసాద్, అశోక్, నిరంజన్, కృష్ణప్రసాద్, కోటేశ్వరరావు, అజయ్, వెంకటలక్ష్మి, మల్లేశ్వరి, విజయ, దయాకర్, రాజేందవేణు, సతీష్ పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన ఎన్నికల నామినేషన్‌ను శనివారం దాఖలు చేశారు. కాంగ్రెస్ శ్రేణులతో వెళ్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. నామినేషన్ దాఖలు చేసే ముందు స్థానిక శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

సారంగాపూర్,ప్రభాతవార్త :



బీర్‌పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామంలో గంగారెడ్డి తన యొక్క వ్యవసాయ క్షేత్రంలో కరెంటు షాక్ గురై మరణించగా శనివారం మాజీమంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, బీర్‌పూర్ మండల ఎంపిపి రమేష్, సింగిల్ విండో చైర్మన్ నవీన్‌రావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్, గుడిసెల జితేంధర్‌యాదవ్, మల్లారెడ్డి, జోగి రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.


## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు

సారంగాపూర్,ప్రభాతవార్త :

సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి, కాంగ్రెస్‌పార్టీ అమలు చేయబోయే పథకాలను గురించి మహిళలకు గ్రామస్తులకు, ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని వాటి కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సరళ, కోండ్ర రామచంద్రారెడ్డి, ఎండి ఇబ్రహీం, ప్రసాద్‌గౌడ్, తిరుపతిరెడ్డి, ఆనంద్‌రెడ్డి, సత్తన్న, నరసింహారెడ్డి, అసాది రాజన్న, బేర మహేష్, గంగన్న, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చండీమాత అమ్మవారి శోభాయాత్ర

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



లోక కళ్యాణార్థం జిల్లా కేంద్రంలో పద్మనాయక కళ్యాణ మండపంలో ఈనెల 4వ తేది శనివారం నుండి 9వ తేది గురువారం వరకు శత చండీ యాగం బ్రహ్మశ్రీ సభాపతి తిగుళ్ల విషుశర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక మార్కాండేయ మందిరం నుండి ప్రత్యేక వాహనాలపై దుర్గా అమ్మవారిని, గణపతి, పరమశివుడి, విగ్రహాలను శోభాయాత్రగా పట్టణ ప్రధానవీరుల గుండా మంగళ వాద్యాలతో మహిళలు కోలాటాలు ఆడుతూ మంటపం వరకు తీసుకెళ్లి అధిష్టింపచేశారు. వివిధ సత్సంగాలకు సంబంధించిన మహిళా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని ఒకే రకమైన గణవేషం ధరించి కోలాటాలు నిర్వహిస్తూ శోభాయాత్రను కొనసాగించారు. శోభాయాత్రలో యాగ్నికులు వేద ఘోషతో అమ్మవారి వాహనం ముందుండి శోభాయాత్ర నిర్వహించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నాయకులు,యువకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పిట్టల గోపాల్, దొడ్డి సందీప్, యువకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరిన బిజెపి నాయకులు, యువకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కలిసికట్టుగా కాంగ్రెస్‌పార్టీ విజయానికి కృషి చేయాలని జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎంపిటిసి సుధాకర్‌రెడ్డి బొడ్డు గంగాధర్, ధావన్‌పల్లి లక్ష్మణ్, చింతలపల్లి చిన్న రాజిరెడ్డి ఆడియం గంగాధర్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని గుర్తించండి....మరోమారు బిఆర్ఎస్‌కు ఓటేయండి

**-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి సరోజన**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



కోరుట్ల ఎమ్మెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగరావును నాలుగు సార్లు గెలిచి అభివృద్ధికి ఎళ్ళవేళలా కృషి చేశారాని మరోమారు బిఆర్ఎస్‌కు ఓటు వేసి కోరుట్ల ఎమ్మెల్యేగా తన యుడు డా.కల్వ కుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి కల్వకుంట్ల సరోజన ఎన్నికల ప్రచారంలో తెలిపారు. శనివారం పట్టణంలోని 16వ వార్డులో తనయుడు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు ఎన్ని కల్లో ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సరోజన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాదిరిగానే తనయుడు కోరుట్ల నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తారాని బిఆర్ఎస్‌కు ఓటు వేసి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్‌లు ద్యావనపల్లి వరలక్ష్మి రాజారామ్, ఒజ్జల బుచ్చిరెడ్డి, ఏనుగందుల వజన శ్రీనివాస్‌గౌడ్, పురుషోత్తం, గంగాధర్, కో ఆప్షన్ గైని లావణ్య, నాయకులు అరుణ, జరుపుల భారతి, చెన్నగంగారాం, గణేష్, నాగరాజు, టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని వివిరావుపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎదురుగట్ల సుదర్శన్, గుమ్ముల ఎర్రన్న ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి తన ప్రగాడ సానుభూతిని తెలియజేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యంను చెప్పారు. అనంతరం ఒడ్డెర కాలనీలో జువ్వాడి పర్యటించగా...స్థానిక కాలనీ వాసులు తమకు కనీస సౌకర్యాలైన మంచినీటి వసతి, డ్రైనేజి కాలువ నిర్మాణాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, ఇళ్ళు లేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని తెలిపారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నర్సింగరావు గెలిచిన వెంటనే గ్రామంలో, మీ కాలనీలో మౌలిక సదుపాయాలైన మంచినీటి వసతి, డ్రైనేజిల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం, ప్రభుత్వ ఇళ్ళు నిర్మాణం చేపట్టి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోతు శేఖర్, గ్రామ శాఖ నాయకులు నానం



రాకేష్, మండ్ల రాజరెడ్డి, గుగ్లావత్ రాజేందర్, మిట్టపల్లి జలపతిరెడ్డి, ఎండి రఫీ, భూమేష్, మదన్, పన్నాల లక్ష్మారెడ్డి, అచ్చ శ్రీను, తిరుపతి, నిఖిల్, లింగారెడ్డి, రాజేందర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సిద్దాంతానికి కట్టుబడి అందరం కాంగ్రెస్ గెలుపుకు కృషి చేద్దాం

**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొమొరెడ్డి కరంచంద్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయించలేదని ఎవరూ అందోళన చెందవద్దని కాంగ్రెస్ పార్టీ సిద్దాంతానికి కట్టుబడి మనమందరం ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేద్దామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొమొరెడ్డి కరంచంద్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయింపు తర్వాత మొదటిసారిగా మెట్‌పల్లికి చేరుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొమొరెడ్డి కరంచంద్, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జోతక్కలకు నియోజకవర్గంలోని పలు మండలాల నుండి వచ్చిన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా స్వాగతం పలికి సంఘీభావంగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ తీసి మద్దతుగా నిలిచారు. ఈ మేరకు పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కొమొరెడ్డి కరంచంద్‌కు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడం పట్ల ఒకింత అగ్రహం వ్యక్తం చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిసి సామాజిక వర్గానికి పెద్ద పీట వేసి రెండు స్థానాలు కేటాయిస్తామన్న అధిష్టానం మాట తప్పడంపై ఆక్రోశించారు. ఉన్నత విద్యనాభ్యసించి పార్టీ సిద్దాంతాన్ని నర నరాన జీర్ణించుకుని సుదీర్ఘకాలంగా పార్టీకి సేవలందిస్తు జెండా మోస్తూ వస్తున్న బిసి సామాజిక వర్గానికి చెందిన ఓ యువ నాయకుడికి ఏ కారణం చేత టికెట్ కేటాయించాలేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. టికెట్ కేటాయింపుల్లో రాహుల్‌గాంధీ చెప్పిన దానికి గాంధీభవన్‌లో జరిగిన దానికి పొంత లేకుండా ఉందని అవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలపై తన వాయిస్‌తో నియోజకవర్గంలో పార్టీ మైలేజును అనూహ్యంగా పరిగెత్తించి కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కొమొరెడ్డి కరంచంద్ టర్నింగ్ పాయింట్‌గా మారారాని భవిష్యత్ కార్యాచరణపై ఆయనే మాటే తమకు శిరోధార్యం అని స్పష్టం చేశారు. అనంతరం కొమొరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ మీ అందరి సహకారంతో, ఆశీస్సులతో టికెట్ కోసం తాను శతవిధాల ప్రయత్నించానని కానీ అధిష్టానం తనకు టికెట్ కేటాయించనంత మాత్రాన ఎవరూ ఆందోళనచెందవద్దని తెలిపారు. కట్టె కాలే వరకు మీ ఋణం తీర్చుకుంటానని అక్కడికి వచ్చిన అభిమానులు, పార్టీ నాయకులకు, కార్యకర్తలను సముదాయించారు. హైదరాబాద్‌లో ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్యరావు ఠాగ్రే, సీనియర్ ఏఐసిసి పరిశీలకులు దీపాదాస్, ఏఐసిసి సెక్రటరిలు విష్ణునాథ్, రోహిత్ చౌదరిలు చర్చలు జరపారాని, భవిష్యత్‌లో పార్టీలో తగిన విధంగా ప్రాధాన్యత కల్పిస్తూ ఖచ్చితమైన హామీ ఇచ్చారాని తెలిపారు. పార్టీ సిద్దాంతానికి కట్టుబడి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కిషన్ సెల్ అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి, నాయకులు ఎర్రోల్ల హన్మండ్లు యాదవ్, వార్డు కౌన్సిలర్లు యామ రాజయ్య, షాకీర్ సిద్దిఖ్, కట్కం గంగారెడ్డి, అల్లూరి లింగారెడ్డి, గంగారెడ్డి, పూదరి నర్సయ్య, తేలు నరేష్, వంగ అశోక్ యాదవ్, గంగాధర్, సమ్మయ్య, మరళి, జాకీర్, ఖలీల్ , ఆసిఫ్, గోనె ప్రసాద్, సురభి అశోక్, ఎండి రైసోద్దీన్, నర్సయ్య, ప్రవీణ్, పెంట ప్రణయ్, నర్సారెడ్డి, కంతి హరికుమార్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పిట్టల నరేష్(ఎన్ఆర్ఐ) శనివారం వారి కూతురు పుట్టినరోజు సందర్భంగా గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి నాయకులతో కలిసి 10వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఎల్లా రాజయ్య ఎంకవ్వలు అనారోగ్యంతో మృతి చెందగా కుమారుడు మల్లేష్, కుమార్తె ప్రమీల ఉండటానికి ఇల్లు లేక పేదరికంతో బాధపడుతుండటంతో తన కూతురు రోషిని పుట్టిన రోజు సందర్భంగా వారికి నిత్యావసర సరకుల నిమిత్తం 10వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్‌లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ నిర్ధారణ పరీక్ష శిబిరం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గోల్ హనుమాన్ ఆలయం ఆవరణలో డయాబెటిక్ మంత్‌లో భాగంగా 4వరోజు ఉచిత మధుమేహ నిర్ధారణ పరీక్ష శిబిరంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 92 మందికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి తగు మందులను పంపిణీ చేసి జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు, ట్రెజరర్ ఇల్లెందుల శ్రీధర్, తిరుమల చారి, కోట విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పి డి 29 కాలువకు గండి... మరమ్మత్తులు చేసేది ఎప్పుడో

**-రైతు కాడ అనిల్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని ఎస్సారెస్పి డి 29 కేనాల్ సిరిపూర్ నుండి వెంపల్లి వెంకట్రావుపేటకు నీళ్ళు వెళ్ళే కాలువకు గుండంపల్లి గ్రామ శివారులో రైతు కాడ అనిల్ వ్యవసాయ సాగు భూమి వద్ద గత ఏడాది వర్షాకాలంలో గండి పడింది. ఇట్టి కారణంగా రైతు అనిల్ వ్యవసాయ భూమి పూర్తిగా నాశనమైంది. ఇప్పటికి అధికారులు స్పందించి గండి పడిన కాలువకు ఎలాంటి మరమ్మత్తులు చేయలేదు. కాగా ఎలాంటి చర్యలు తీసుకోపోవడం వల్ల రైతు అనిల్ వ్యవసాయ భూమి పూర్తిగా నిరుపయోగంగా మారింది. రైతు అనిల్‌సంబందితాధికారులను కలిసి గండి పడిన కాలువకు మరమ్మత్తులు చేపట్టి గండిని పూడ్చాలని ఎన్ని సార్లు మొరపెట్టుకున్న చర్యలు తీసుకోవడం లేదని స్థానిక విలేకరులతో తన గోడు వెల్లబోసుకున్నాడు. కాగా నీరు క్రింద గ్రామాలైన గుండంపల్లి, చిట్టాపూర్, ధర్మారం, సాతారం, రామారావుపల్లె గ్రామాలకు కాలువకు గండి పడడంతో నీరు అందడం లేదని అధికారులు ఇప్పటికైనా స్పందించి గండి కాలువకు మరమ్మత్తులు చేపట్టి గండిని పూడ్చాలని ఆయా గ్రామాల రైతులు వేడుకుంటున్నారు.

# బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని రాంభ దునిపల్లి, ఏదుమోటలపల్లి తండ, మ్యాకవెంకయ్యపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అభివృద్ది చూసి బిఆర్ ఎస్‌కు ఓటు వేయాలన్నారు. మెని పెస్టో పత్రాలను ఇంటి ఇంటికి ఇస్తూ ప్రచారం చేశారు.నాయకులు లోక నిర్మల మల్లారెడ్డి, గోలి సురేందర్ రెడ్డి, కోరుకంటి రాజేశ్వర్ రావు, లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, రాజు అంజ నేయులు, మాదారావు కర్ణాకర్ రావు, ఇనుగంట్ల మోహన్‌రెడ్డి, హిమ్మంతుల భాస్కర్ రెడ్డి, నారెడ్డి రాజిరెడ్డి, మందపెల్లి అంజయ్య, వెల్మ సత్యనారాయణ రెడ్డి, నగావత్ తిరుపతి నాయక్, నాగుల రాజశేఖర్ గౌడ్, బోగ లక్ష్మీనారాయణ, బత్తుల ప్రదీప్, ఈరవేని రాజమల్లు తదితరులు ఉన్నారు.

## అధికారంలోకి రాగానే విలీన గ్రామాలను పంచాయితీలుగా చేస్తాం

**- కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు... ఒకసారి బిజెపికి ఇవ్వండి**
**- ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో సిరిసిల్ల బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డి**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః



విలీన గ్రామాలను సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కలిపిన కెటిఆర్ వాటి అభివృద్ధి మర్చిపోయారని సిరిసిల్ల నియోజకవర్గ బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డి ఆరోపించారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు రగుడులో రాణి రుద్రమ ప్రజా ఆశీర్వాద పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా రగుడు, చంద్రంపేట, శ్రీనగర్ కాలనీ, శాంతినగర్, అంబేద్కర్ నగర్, రెడ్డివాడ, రాళ్లబావి, పెద్దబజార్ తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. బిజెపి కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటికి నాయకులు, కార్యకర్తలతో తిరుగుతూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విలీనమైన గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి అధికారంలోకి రాగానే ఏడు విలీన గ్రామాలను తిరిగి గ్రామ పంచాయితీలుగా మారుస్తామని హామీ ఇచ్చారు. గత 14 సంవత్సరాలుగా ఇక్కడ ఎమ్మెల్యేగా ఉండి అధికారంలోకి వచ్చి పదేళ్ళ గడుస్తున్న సిరిసిల్ల ప్రజలకు ఏ మాత్రం న్యాయం చేయకుండ నిర్బంధాలు, అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న కెటిఆర్‌ను గద్దె దించాలని పిలుపునిచ్చారు. విలీన గ్రామాల ప్రజలకు దక్కాల్సిన హక్కులను హరించడంతో ఆ గ్రామాల నుంచే మా పాదయాత్ర ప్రారంబం చేశామన్నారు. సిరిసిల్ల ప్రజలకు కావాల్సిన పరిపాలన అందించడానికి నరేంద్ర మోడి ఆశీర్వాదంతో ఈ రోజు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా సిరిసిల్లకు రావడం జరిగిందన్నారు. ప్రజా ఆశీర్వాదం ద్వారా సిరిసిల్లలో నడువడం జరుగుతుందన్నారు. నిరుద్యోగుల కోసం అన్ని వర్గాల కోసం బిజెపి పోరాటం చేస్తుందన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే బిసి సిఎంను చేస్తామని చెప్పి ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బిసీలకు, మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు. మహిళలకు రిజర్వేషన్ ఇచ్చిన పార్టీ బిజెపి అని అందరి ఆశీర్వాదం ఉండాలని ఆమె కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సిరిసిల్లను దేశం గర్వించే విదంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. విద్యా, వైద్యం, ఉపాదికి బిజెపి పెద్ద పీఠ వేస్తుందన్నారు. మోడి హయంలో దేశం అభివృద్ధి దిశలో పయనిస్తోందని పెర్కొన్నారు. ప్రచారంలో బాగంగా నేత కార్మికుడు శాలువాపై మోడి చిత్రాన్ని ఆమె పరిశీలించి కార్మికున్ని అభినందించారు. గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు అవకాశాలు ఇచ్చారని ఇప్పుడు బిజెపి అభ్యర్థిగా ఒక ఆడబిడ్డగా వచ్చిన తనను సిరిసిల్ల ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ పాదయాత్రలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి దళిత మోర్చ అద్యక్షులు ప్రవీణ్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 04, ప్రభాతవార్త ః బిజెపి పట్టణ దళిత మోర్చ అద్యక్షులు



పెరుమాండ్ల ప్రవీణ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణిల ఆద్వర్యంలో పెరుమాండ్ల ప్రవీణ్ తన అనుచరులతో బిఆర్ఎస్‌లో చేరారు. ప్రవీణ్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ప్రవీణ్‌తో పాటు కొంపెల్లి రాజేందర్, పందుగ రవి, సిరిగిరి అనిల్, సిరిగిరి విజయ్, సిరిగిరి కిషోర్, కొంపెల్లి ఉపేందర్, పండగ దివాకర్, చంద్రశేఖర్, రమేష్ తదితరులు కూడ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గతంలో ఎప్పుడు జరగని అభివృద్ధి సిరిసిల్లలో జరిగిందని సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరాయన్నారు. కెటిఆర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దారని ఈ సారి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తూ అభివృద్ధి ప్రధాత కెటిఆర్‌ను గత మెజారిటీ కంటే అధికంగా వచ్చేలా ఓట్లు గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిడ్డి శ్రీనివాస్, అన్నల్‌దాస్ వేణు, రాగుల జగన్, కంసాని మల్లేశం, మ్యాన రవి, ఎండి సత్తార్, నెల్లుట్ల కనుకయ్య, అన్నారపు రవి, సిరిగిరి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా లగిశెట్టి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః



సిరిసిల్ల నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా లగిశెట్టి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. శనివారం సిరిసిల్ల ఆర్‌డిఓ కార్యాలయంలో శ్రీనివాస్ తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారికి అందించారు. బిజెపి పార్టీ నుంచి టికెట్ ఆశించిన శ్రీనివాస్ టికెట్ రాకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని తెలిపారు. నామినేషన్‌ల దాఖలు రెండవ రోజున సిరిసిల్లలో స్వతంత్ర అభ్యర్థి ఒక్కరు నామినేషన్ దాఖలు చేశారు. వేములవాడలో నామినేషన్‌లు దాఖలు కాలేదు. సిరిసిల్ల, వేములవాడ నామినేషన్ కేంద్రాల వద్ద బారో బందోబస్తును ఏర్పాటు చేశారు.

## గోపాల్‌నగర్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః



సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని గోపాల్‌నగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థించారు. అలాగే 33 వార్డులో స్వర్గం రాజు, అల్లె బాల్‌రాజుల ఆద్వర్యంలో 60 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, ఎల్లె లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన ఉపసర్పంచ్

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిదిలోని మంగళపల్లి గ్రామ ఉపసర్పంచ్ పెద్దెల్లి సురేష్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఈయన గత శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా, మరునాడు శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ పార్టీ ఖండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన స్వర్గం రవి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన బూర వెంకటరమణ శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందగా వారి కుటుంబానికి స్వర్గం రవి 10వేల ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన బూర వెంకట రమణ రోడ్డు ప్రమాదంలో మరణించడం ద్వారా తన కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పద్మశాలి కుల బాంధవుడు స్వర్గం రవి సంతాపం తెలియజేసి తన వంతు సహాయంగా పదివేల రూపాయలను కమలాపూర్ మండల పద్మశాలి కుల బాంధవులచే అందజేశారు. ఈ కార్యక్రమంలో దశరథం, వెంకటపతి, రమేష్, మురళి, రాజు, సతీష్, వెంకటరమణ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ప్రచారం.

ఇల్లందకుంట, ప్రభాతవార్త:



ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మూడెత్తుల మల్లేష్ ఆధ్వర్యంలో శనివారం బీసీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారంటీలను గడప గడపకు ప్రచారం చేశారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో చేయి గుర్తుకు ఓటు వేసి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మూడెత్తుల మల్లేష్‌తో పాటు ఉపాధ్యక్షుడు కంచెర్ల కుమార్, యూత్ అధ్యక్షుడు మూడెత్తుల కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల గ్రామ కమీటిని మండల ఎస్సీ సెల్ విభాగం అద్యక్షులు రెడ్డిరాజు, గ్రామ శాఖ అద్యక్షులు తిరుపతి రెడ్డి ఆద్వర్యంలో పోరండ్ల గ్రామశాఖ కమిటీని ఎన్నుకున్నారు.అద్యక్షులుగా పారునంది సంపత్‌ను ఏకాగ్రంగా ఎన్నుకున్నారు.కాంగ్రెస్ పార్టీలోకి యువకులు చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చింతల లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు గొదరి రాజమల్లు,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**చందుర్తి, ప్రభాతవార్త:** ప్రశాంతత ఎన్నికలకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదివారం చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాటడుతూ ప్రశాంతత ఎన్నికలకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు పారా మిలటరీ బలగాలను అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో 50వేల రూపాయలకు మించకుండా తీసుకెవళ్లకూడదని అన్నారు. ఒక వేళ అధిక డబ్బులు తీసుకు వెళ్తే ఆధారాలు చూపించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరూ పాటించాలని అన్నారు. జిల్లాలో సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, మద్యం, డబ్బుల రవాణాపై నిఘా ఏర్పరచడం జరిగిందని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి, చందుర్తి సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఉన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు




**మంథని - ప్రభాతవార్త :** మంథని అసెంబ్లీ నియోకవర్గం కాం గ్రెస్ పార్టీ అభ్యర్థిగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శనివారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమనాయక్‌కు అందించారు. నామినేషణ్ పత్రాలను ధఖాల చేయటానికి ముందు ఆయన మండలంలోని కన్నాల గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్షి ్మ దేవాయలంలో వేదపండితులు శ్రీధర్‌బాబును ఆశీర్వదించారు. అక్కడి నుండి నేరుగా ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను ధాఖలు చేశారు. నామినేషన్ వేసే సమయంలో నలుగు ప్రపోజల్స్ అభ్యర్థులను మాత్రమే పోలీసలు రిటర్నింగ్ కార్యాలయానికి అనుమతించగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుతో పాటు లైశెట్టి రాజు, సింగారపు కిష్టయ్య, చందుపట్ల రమణకుమార్‌రెడ్డి, కిష్టయ్య ఉన్నారు.

# మాయమాటలతో మోసపోకండి... ఆగం కాకండి

**- మళ్లీ గెలిచేది మీ బిడ్డ ఈటల రాజేందరే.. సతీమణి జమున**




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాచరిక కుటుంబపాలన జరుగుతున్నదని, వారు చెప్పే మాటలకు, చేసే పనులకు ఎక్కడ పొంతన ఉండదని, అధికార దాహంతో రాష్ట్రంలో అందినంత దోచుకుంటున్నారే తప్ప ప్రజలకు ఒరిగేందేమి లేదని, మాయమాటలతో మోసపోకండి.. మరో మారు ఆగం కాకండి.. మళ్లి మీ ఆశీస్సులతో హుజురాబాద్‌లో గెలిచేది మీ బిడ్డ ఈటల రాజేందరే అని ఆయన సతీమణి ఈటల జమున ప్రజలకు విజ్ఞప్తి చేసారు. శనివారం హుజురాబాద్ మండలంలోని కందుగుల, కనుకులగిద్దె, చిన్నపాపయ్యపల్లి, పెద్దపాపయ్యపల్లి, ధర్మారాజుపల్లి గ్రామాలలో జమున బిజెపి శ్రేణులతో కలిసి సుడిగాలిలా పర్యటించారు. గ్రామాలలో అడుగడుగున మహిళలు జమునకు పసుపు. కుంకుమలతో స్వాగతం పలికారు. పెద్దపాపయ్యపల్లి, కనుకులగిద్దె గ్రామంలో జమున మాట్లాడుతూ రా ష్ట్రంలో ప్రజాస్వామ్యం కనుమరుగై పోయిందని, ఆరాచకాలు, అక్రమాలు, భూకబ్జాలు, తప్పుడు కేసులు బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రాథమిక హక్కులుగా భావించి రాష్ట్ర నలుమూలాల ఆరాచకం సృష్టిస్తున్నారని ఈటల జమున ఆరోపించారు. 10సంవత్సరాల కాలంలో ప్రాజెక్టుల నిర్మాణం పేరిట దోపిడి, నిరుద్యోగ యువత ఉద్యోగ నియమకాలలో దోపిడి, ఎక్కడ చూసిన ఆవినీతి రాజ్యమేలిందని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని జమున ప్రజలకు గుర్తు చేసారు. ఈటల రాజేందర్ అనే హుజురాబాద్ బిడ్డను అనగదొక్కితే.. ఈ రాజ్యాన్ని పూర్తిగా దోచుకోవచ్చని, కుట్రలు, కుతంత్రాలు పొంది, మెడలు పట్టి బయటకు గెంటివేస్తే.. 2021లో మేమున్నాం అంటూ ఆధారించిన తల్లిదండ్రులు హుజురాబాద్ ప్రజలు అని అన్నారు. రేపు జరుగబోతున్న ఎన్నికలలో ఒక్కసారిగా అవకాశం ఇవ్వండి అనేక రాజకీయ పార్టీల నేతలు వస్తున్నారని, ఓట్ల తెల్లవారు ఎవరు కంటికి కనిపించరని జమున అన్నారు. 2018 ఎన్నికలు జరిగిన తర్వాత 2023 నవంబర్ 30న జరగుతున్న ఎన్నిక వరకు ఈ రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇయ్యని ఈ ప్రభుత్వం, ఒక కొత్త పెన్షన్ ఇవ్వని ఈ ప్రభుత్వం మళ్లీ ఎన్నికలకు వచ్చిందని, ఈ ఎన్నికలలో మళ్లీ ఆశలు చూపెట్టి అధికారంలోకి రావడానికి కుట్రలు పొందుతున్నారని ఆమె అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార ప్రభుత్వం ఎంత డబ్బు ఇచ్చిన తీసుకోవాలని, అది ప్రజల సొమ్మని, ఓటు మాత్రం భారతీయ జనతా పార్టీకి వేసి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని జమున చేతులెత్తి ప్రజలకు నమస్కరించారు. ఆమె వెంట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి రమ, ఇల్లందకుంట బిజెపి వైస్ ఎంపిపి జ్యోతి, సర్పంచులు నేరేళ్ల మహేందర్‌గౌడ్, కర్ణాకర్, పంజాల లక్ష్మి, చంద్రిక, కె విజేందర్‌రెడ్డి, ఆర్ భాస్కర్‌రెడ్డి, జి రాజులతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చకపోవడంలో బిఆర్ఎస్ ప్రభుత్వ విఫలం**

**కాంగ్రెస్‌నే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యం**

**జగిత్యాల పట్టణంలో 46వ వార్డులో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇంటింటా ప్రచారం**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని,కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను స్థానిక కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమం పథకాలు కొనసాగించడం లేదని,పోరాడి సాధించుకున్న తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు సైతం నెరవేర్చడం లేదన్నారు.జగిత్యాల పట్టణ నిరుపేదలకు అర్హత ప్రాతిపదికన రాజకీయాలకు అతీతంగా 4 వేల ఇళ్లు కేటాయించామన్నారు.ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద స్వంత స్థలాల్లో ఇంటి నిర్మాణం చేపట్టామని,ఇంటి నిర్మాణం పూర్తి అయితే కాంగ్రెస్ పేరు వస్తుందని,డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టి,వారసత్వ ఆస్తి,యాజమాన్యపు హక్కులు లేకుండా చేశారని విమర్శించారు.గత ఎన్నికల్లో యావర్‌రోడ్డు 100 విస్తరణ చేపడుతామని ప్రచారం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల వద్ద మినహా ఎక్కడా విస్తరణ చేయకుండా కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారు.ఉమ్మడి రాష్ట్రంలో తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులు అందజేస్తే,నేడు కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారని అన్నారు.నాలుగేళ్లుగా రేషన్ కార్డులు కూడా భారీ ప్రక్రియ నిలిపివేశారు.బిజెపి,బిఆర్ఎస్ పార్టీల పోటీపడి పెట్రోల్ ధరలు పెంచాయని అన్నారు.1989 నాటి పరిస్థితులు ఉన్నాయి.ఉద్యమ ఆకాంక్షల నెరవేర్చని బిఆర్ఎస్ నుండి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్ ములాస్తపు లలిత,పిసిసి ప్రచార సభ్యులు గిరి నాగభూషణం,బండ శంకర్,కల్లెపల్లి దుర్గయ్య,కొత్త మోహన్,పుప్పాల అశోక్,వడ్లూరి హరి,దయాకర్,జహీర్,గుండా మధు,పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఆర్డీఓకు హైకోర్టు ఉత్తర్వులు జారీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన ఆవునూరి లచ్చయ్య మైంటెనెన్స్, భూవివాదానికి సంబంధించిన కేసులో మైంటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరంట్స్ అండ్ సీనియర్ సిటిజన్ యాక్ట్ కింద పెద్దపల్లి ఆర్డీఓకు డిస్పోజ్ చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు హైకోర్టు న్యాయవాది కొప్పుల శ్రావణ్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన వివరాలను వెల్లడించారు. 2022 డిసెంబర్ 6న లచ్చయ్య దరఖాస్తు చేసుకోగా, ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని హైకోర్టును ఆశ్రయించారు. ఫిటిషనర్ తరుపున న్యాయవాది శ్రావణ్ కుమార్ రిట్ పిటిషన్ దాఖలు చయగా, మైంటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ సెక్షన్స్ 5(4) ప్రకారం ఎవరైనా సీనియర్ సిటిజిన్ దరఖాస్తు చేసుకున్న 90 రోజులలో కేసును అజుడికెటింగ్ అథారిటీ డిస్పోజ్ చేయాల్సిందిగా చట్టం చెప్తుందని హైకోర్టులో వాధనలు వినిపించారు. పిటిషనర్ తరుపున న్యాయవాది వాదనలు సమర్థిస్తూ హైకోర్టు పెద్దపల్లి ఆర్డీఓకు నాలుగు వారాల లోపు కేసును డిస్పోజ్ చేయాల్సిందిగా ఉత్తర్వులు జారీచేసిందని హైకోర్టు న్యాయవాది శ్రావణ్ కుమార్ తెలిపారు.

# 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసిందేమి లేదు

**ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తాం**

**దళితుల అభ్యున్నతికి దళిత బంధు పథకం**

**24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా రాఘవపట్నం గుండు అంజన్న స్వామిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్**





**గొల్లపల్లి,ప్రభాతవార్త :** 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసిందేమి లేదని,తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం, గంగాదేవిపల్లి, శంకర్‌రావుపేట్, మల్లన్నపేట్, వెంగళాపూర్ గ్రామాలలో మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం రాఘవపట్నం గ్రామంలోని గుండు అంజన్న స్వామి దేవాలయంలో ముడుపులు కట్టి స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. అంతకుముందు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మలతో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ వివరించారు.70 ఏండ్ల కాంగ్రెస్‌పాలనలో ప్రజలకు చేసిందేమి లేదని,తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, సిఎం కెసిఆర్ నేతృత్వంలో బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని అన్నారు. దళితబంధు ద్వారా 40 వేల మంది దళితుల జీవితాల్లో వెలుగులు నింపుకున్నారని,ఇళ్లు లేని వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు కట్టిస్తామని అన్నారు.24 గంటల విద్యుత్ అందిస్తున్నామని, సిసిరోడ్డులు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్, మెడికల్ కళాశాలలు, గురుకులాలు, మాతా శిశు ఆసుపత్రులు, కెసిఆర్ కిట్,గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు, పల్లె ప్రకృతి వనాలు, రైతుబంధు, రైతుభీమా, పింఛన్‌లు తదితర సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని, కాంగ్రెస్, బిజెపి మాయమాటలను నమ్మి మోసపోవద్దని, ఇప్పటికే 70 ఏండ్లుగా మోసపోయామని, ఇప్పుడు ఒక్క చాన్స్ అంటూ వాడల్లో, వీధుల్లో తిరుగుతున్నారని, వారికి తగిన బుద్ధి చెప్పి పంపించాలని ప్రజలను కోరారు. జెడ్పిటిసి గోస్కుల జలేంధర్,ఎంపిపి నక్క శంకర్,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ప్యాక్స్ చైర్మన్ డా.రాజసుమన్‌రావు,వెంకట మాధవ రావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శిలు మారంపల్లి బాబు,చౌటుపల్లి తిరుపతి, గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య,ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్, ప్యాక్స్ డైరెక్టర్ కొలగాని జలేంధర్,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు,మండల బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, యూత్ కో ఆర్డినేటర్ కాసాని గంగాధర్,ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్,యూత్ కన్వీనర్ రామచందర్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ ముస్కు లింగారెడ్డి,ఎంపిటిసిలు సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు వార్డు సభ్యులు టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీసు స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్‌లు ఏర్పాటు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్**



**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సమయం ఆసన్నమవుతున్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలను మరింత పకడ్బందీగా అమలు పరిచేందుకు కరీంనగర్ కమిషనరేట్‌లో 8 స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీములను ఏర్పాటు చేశామని శనివారం పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. వీరికి ఎన్నికల విధులు నిర్వహించు సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యలను త్వరితగతిన సంఘటన స్థలానికి చేరుకొని నివారించుటకు మూడు రోజుల పాటు అవసరమయిన అన్ని అంశాలపై జిల్లా పోలీస్ హెడక్వార్టర్స్ నందు పూర్తి స్థాయిలో శిక్షణ అందించామన్నారు. ఫిజికల్ ఫిటినెస్, ఆయుధాల వాడకంపై రిఫ్రెష్ కోర్స్, శాంతి భద్రతల సమస్యలు ఎదురైనప్పుడు అల్లరి మూకలను చెదరగొట్టడం, అవసరమైతే లాఠీఛార్జ్ చేయు విధానం, తనిఖీలు చేసే సమయంలో తప్పించుకుపోయే వాహనాలను వెంబడించి, అడ్డగించి, క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఉల్లంఘనకు పాల్పడితే తీసుకునే తగు చర్యలు మొదలగు అంశాలపై శిక్షన అందించామన్నారు. నేటితో వారి శిక్షణ ముగిసిందని తక్షణమే వారు విధులు నిర్వహించుటకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం ఆకస్మిక దాడులు, వాహన తనిఖీలు, మెరుపు దాడులు, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్, ఎన్నికల నియమావాలి అమలు పరిచే అన్ని రకాల విధుల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, వ్యక్తులు భారత ఎన్నికల సంఘంచే జారీ చేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలకు లోబడి ప్రచారాలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు ముందస్తు అనుమతుల మేరకే నిర్వహించుకోవాలని కోరారు. ఎన్నికల నియమాల లేదా అనుమతి పరిమితుల ఉల్లంఘనలకు పాల్పడిన ఎంతటివారైనా, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, రాజకీయ పార్టీలు, వ్యక్తులకు అతీతంగా వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

# సృజనత్మాకతకు ప్రతీకగా నిలిచిన అల్ఫోర్స్ స్టేట్స్ ఎక్స్

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** సామాజిక అవగాహన వలన చాలా ప్రశంసనీయంగా, వివిధ పోటీ పరీక్షలలో పట్టు సాధించడంతో పాటు, జైత్ర యాత్రను చాలా ఘనంగా కొనసాగించవచ్చుని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అద్భుతంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ స్టేట్స్ ఎక్స్పో వినూత్న కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఇండియా పేరును భారత్గా మార్చడం జరిగిందని, కాని చాలా మందికి ఈ విషయం పట్ల అవగాహన లేదని, మన దేశ ఔన్నత్యం గురించి తెలియదని విచారం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా మన దేశంలోనే వివిధ రాష్ట్రాలకు ప్రత్యేకత ఉందని, వవాటి ప్రత్యేకతలను విసృతంగా ప్రచారం చేయడానికై, అవగాహన కల్పించడంతో పాటు వాటిని సరైన రీతిలో గుర్తుంచుకోవడానికై పాఠశాలలోని వివిధ విభాగాల సమన్వయంతో విద్యార్థుల విషయ పరిజ్ఞానం పెంపుదలే లక్ష్యంగా, పోటీ తత్వాన్ని పెంచడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. నిర్వహణలో భాగంగా తెలంగాణ, మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, గోవా, కేరళా, జమ్మూకాశ్మీర్ ప్రాంతాల గురించి చాలా చక్కటి కళాకృతులతో రాష్ట్రాల వాతావర్ణం తలపించే విధంగా అట్టహాసంగా ఆకర్షనీయమైన వస్తువులతో స్ఫూర్తిదాయకమైన సమాచారంతో కార్యక్రమాన్ని జయప్రదంగా విద్యార్థులను వివిధ వేషలు ధరింపజేసి సంబంధిత ప్రాంతాల గురించి సమగ్ర సమచారాన్ని విశ్లేషణాత్మకంగా, ప్రయోగాత్మకంగా వర్ణించారు. ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రాష్ట్రాల నృత్యాలు, పండుగలు, వస్తువులు చాలా



ఆకర్షించాయి, ప్రత్యేకంగా నిర్మితతం చేసిన పలు మందిరాలు, పురాతన కట్టడాలైన చార్మినార్, గేట్వే ఆఫ్ ఇండియా, శిరిడి ఆలయం, వాగ్ సరిహద్దు, జలియయన్ వాలాబాగ్, స్వర్ణదేవాలయం వేములవాడ దేవస్థానం సమక్క సారలమ్మ జాతర, బోనాల సమర్పన, ఓతరాజుల విన్యాసాలు, వొగ్గుడోలు ప్రదర్శన, మహారాష్ట్ర డోల్ వాయిద్యం, గోవా బీచ్ ప్రదర్శనకు వన్నె తెచ్చాయి. విచ్చేసిన వారికి వివిధ ప్రాంతాలలో తయారు చేసే పలు వంటకాలను కాక్టేల్ రూపంలో పంపిణీ చేశారు. అద్భుతమైన సమాచారాన్ని తెలియపర్చిన చిన్నారులకు, ప్రదర్శించిన విధానాలకు అభినందిస్తు ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్న పాఠశాల యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలప్పుడే వచ్చే నాయకులను, వారి మాయమాటలను నమ్మవద్దు

**చిగురుమామిడి మండలంలోని ఏడు గ్రామాల్లో రోజంతా ఎన్నికల ప్రచారం**

**హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ఎన్నికలప్పుడే వచ్చి కల్లబొల్లి మాయ మాటలు చెప్పే నాయకులను నమ్మవద్దని, ప్రజల మధ్య నిరంతరం ఉండి మంచి పనులను చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని, ఉమ్మడి రాష్ట్రంలో వెనకబడ్డ హుస్నాబాద్ నియోజక వర్గాన్ని వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని, మరొకసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒడితెల సతీష్‌కుమార్ కోరారు. శనివారం రోజున చిగురుమామిడి మండలంలోని నవాబుపేట, బొల్లోనిపల్లె, గాగిరెడ్డిపల్లి, బరిగెలపల్లి, గునుకులపల్లె, ఒగులాపూర్, ఇందుర్తి, లంబాడిపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర ఏండ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీకి మరోసారి పట్టం కట్టాలని మూడోసారి విజయఢంకా మోగించాలని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులను చూసి ఓటు వేయాలని, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు భీమా, రైతు బంధు, రైతు రుణమాఫీ, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, రైతు వేధికలు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, మిడ్‌మానేర్ కాలువల ద్వారా సాగునీటి సదుపాయం ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ, అభివృద్ధి పనులను అందించిన ఘనత బీఆర్ఎస్ తెలంగాణ ప్రభుత్వానిదని ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ అన్నారు. ఇదే విధమైన అభివృద్ధిని అందించటానికి, కొనసాగించటానికి మరొక్కసారి అవకాశం ఇవ్వాలని, కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాల్లో మహిళలు మంగళహారతలు, బతుకమ్మలతో స్వాగతించారు. కోలాట ఆటలతో ప్రచార యాత్ర రోజంతా హుషారుగా సాగింది. వివిధ పార్టీల నుండి నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే సమక్షంలో కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, రైసస జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు, పార్టీ ముఖ్యనాయకులు, బీఆర్ఎస్ మండల, గ్రామ శాఖల అధ్యక్షులు, మహిళా విభాగం అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## వేద విద్యార్థులచే మంథనిలో వైభవంగా శోభాయాత్ర

**- భగవాన్ నామస్మరణతో తన్మయం చెందిన ప్రజలు**



**మంథని-ప్రభాతవార్త:** మంథని పట్టణంలో శనివారం శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి ట్రస్ట్ ఆద్వర్యంలో వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ శోభయాత్రలో ఇరు రాష్ట్రాల్లోని వేద పాఠశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. మొదటిసారిగా మంథని పట్టణంలో 2002 సంవత్సరంలో ఇలాంటి శోబాయాత్ర జరిగింది. తిరిగి 21 సంవత్సరాల తర్వాత జరిగిన శోభాయాత్ర పట్టణ ప్రజలను భక్తి భావం పట్ల తన్మయుల్ని చేసింది.జై శ్రీరామ్ హరహర మహదేవ అని నినాదాలు చేస్తూ భక్తులు శోభాయాత్రలో పాల్గొన్నారు.గత మూడు రోజులుగా మంథనిలో నిర్వహిస్తున్న వేద సభ మూడోరోజుకు చేరింది.వేద సభలో ఉభయ రాష్ట్రాల వేద పాఠశాలలకు చెందిన విద్యార్థులు, వేద విద్యపై నిర్వహించిన పరీక్షల్లో పాల్గొన్నారు.వేద గడ్డగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలో నిరంతరం ఏదోఒక ఆద్యాత్మిక కార్యక్రమం జరుగుతుండడం విశేషం.నాలుగు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలలో బ్రహ్మశ్రీ దుద్ధిళ్ళ మారుతి శర్మ నాలుగు రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి ట్రస్ట్ అద్యక్షుడు సాయినాథ శర్మ,కార్యదర్శి బ్రహ్మానంద శర్మ,ప్రముఖ పారిశ్రామిక వేత్త గట్టు నారాయణ గురూజీ,శ్రీ సీతారామా సేవా సదన్ అద్యక్షుడు కర్నే హరిబాబు,దుద్ధిళ్ళ మారుతి తో పాటు పట్టణ ప్రముఖులు ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు.

# కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగువేస్తాం

**- బీఆర్‌టియు కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి గంగుల**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం కరీంనగర్‌లోని పద్మనాయక కల్యాణ మండపంలో బీఆర్‌టియు అనుబంధ కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్మికులు సమిష్టి కృషితో ముందుకు వెళ్ళాలని, కార్మికులు లేబర్ యాక్టు ప్రకారం విధిగా భీమా చేయించుకోవాలని తెలిపారు. కార్మికలు సమస్యలను పరిష్కరించేందుకు ఎళ్లవేళల అందుబాటులో ఉంటానని, వారు అభివృద్ధికి పాటు పడుతానని, సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. స్వార్ధ రాజకీయాల కోసం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకటవుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్‌ను ఓడించేందుకు ఆ రెండు పార్టీలు కుట్ర పన్నుతున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఒక్కసారైనా జై తెలంగాణ అని అన్నాడా అని ప్రశ్నించారు. అభివృద్ధి చెందుతున్న తెలంగాణను బలవంతంగా ఆంధ్రలో కలిపే కుట్ర జరుగుతుందని అన్నారు. మీ విలువైన ఓటును అభివృద్ధికి వేసి కారు గుర్తును గెలిపించాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో మంత్రి గంగులకు అండగా నిలుస్తామని బీఆర్‌టియు అనుబంధ కార్మిక సంఘాల సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూప్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మల్లేశం, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా

**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట/జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



నేను మీ ప్రాంత బిడ్డను... మీ కండ్ల ముందు పెరిగిన బిడ్డను... నేను రాజకీయాల్లోకి వచ్చిందే మీ మొహంలో చిరునవ్వు చూడడం కోసమని, ఒక్క అవకాశం ఇచ్చి నన్ను గెలిపిస్తే హుజురాబాద్ నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జమ్మికుంట మండలంలోని నాగారం, నగురం, వావిలాల, పాపక్కపల్లి గ్రామాలతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 9,10,11 వార్డులలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను పనంగా పెట్టి తెలంగాణ సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటు వేసి గెలిపిస్తే తెలంగాణ పాలన ఢిల్లీకి వెళ్తుతుందని, మరోసారి తెలంగాణ ప్రజలు ఢిల్లీ చేతుల్లో బానిసలు అవుతారని అన్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రం అంధకారంలోకి పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని, రైతులకు 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు మొదలగు పథకాలతో పాటు ఒక లక్ష వరకు రైతు రుణమాఫీ, రెండువేల పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ గ్రామాలలో వాడవాడలా సిసి రోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడమే కాకుండా మిషన్ భగీరథ పథకాలు ప్రవేశపెట్టి త్రాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని, నూతన మేనిఫెస్టో విడుదల చేయడంతో అన్ని వర్గాల ప్రజల నుండి స్పందన వస్తోందని అన్నారు. రైతుల కోసం ఎకరానికి రూ. 16వేల రైతుబంధు, రూ. 400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకంతో 3వేల రూపాయలను ఇవ్వనుందని, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కుటుంబ భీమా పథకాన్ని, వికలాంగులకు రూ. 4వేల నుండి 6వేల పింఛన్ పెంచడం జరిగిందన్నారు. రైతులకు 19వేల కోట్లు రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు సిఎం కేసీఆర్ అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. నా కష్టాన్ని గుర్తుంచుకోవాలని, అసలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదన్నారు. నన్ను గెలిపించిన వెంటనే వావిలాల ను మండలం చేసి చూపిస్తా అన్నారు. మీ దండం పెట్టి అడుగుతున్న హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలంటే ఒక్క అవకాశం ఇవ్వలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, వార్డు కౌన్సిలర్లు కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, నాగారం గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, ఎంపిటిసి తిరుపతి రావు, నగురం గ్రామ సర్పంచ్ సుంకిశాల పద్మ రాజేశ్వర్ రావు, లింగారావు, వావిలాల ఎంపిటిసి మర్రి మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షుడు సంపత్, ప్రసాద్, పాపక్కపల్లి గ్రామ అధ్యక్షుడు భుజంగరావు, గ్రామ సర్పంచ్ మహేందర్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

**- అమ్ముడుపోయిన నాయకులను ఊళ్ళలోకి రానివ్వకండి**

బిఆర్ఎస్ పార్టీ కండువా మీద గెలిచి వేరే పార్టీకి వెళ్ళిన నాయకులను ఊళ్ళలోకి రానివ్వద్దని అన్నారు. జమ్మికుంట జడ్పిటిసి శ్రీరామ్ శ్యాం బిజెపికి కోట్ల రూపాయలకు అమ్ముడుపోయాడని ఆరోపించారు. డబ్బులకు అమ్ముడుపోయిన నాయకుడు మీకు ఏ విధంగా సహాయపడతాడు మీరే ఆలోచించుకోవాలని అన్నారు. అలాంటి నాయకులు ప్రచారం కోసం మీ ఊర్లలోకి వస్తే నిలదీయాలన్నారు. ఇప్పటికైనా ఇలాంటి నాయకులపై అప్రమత్తంగా ఉండి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

# రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్న జనం

**-హుజురాబాద్‌లో మన కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలి.. ఒక్కసారి ఆశీర్వదించండి..**
**-ప్రణవ్ తల్లి పద్మశ్రీ**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో 10సంవత్సరాల కాలంలో జరిగిన ఆవినీతి, అక్రమాలు, బంధుప్రీతి, నిరుద్యోగ పెరుగుదల భూముల అమ్మకాలతో తెలంగాణ ప్రజలు విసిగివేసారి పోయారని, రాష్ట్రంలో ప్రజలు ప్రభుత్వ మార్పు కోరుకుంటున్నారని, హుజురాబాద్ నియోజక వర్గంలోను ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ బాబు మీ బిడ్డను ఆశీర్వదించండి అంటూ శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తల్లి ఒడితల పద్మశ్రీ, డాక్టర్ సుష్మితతో పాటు పలువురు హుజురాబాద్ పట్టణంలో గడప గడపకు ప్రచారం చేసారు. కాంగ్రెస్ పరిపాలనలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలా పరిపాలన కొనసాగేది. ఈ 10 సంవత్సరాల కాలంలో కుటుంబ పాలనలో తెలంగాణ రాష్ట్రం చతికిలబడి పోయిందని, తిరిగి కాంగ్రెస్ పార్టీకి హుజురాబాద్ నియోజకవర్గంలో పూర్వ వైభవం తీసుకురావాలని పద్మశ్రీ స్త్రీలను, పురుషులను, వృద్దులను గడవ పట్టుకుని ఓటును అభ్యర్థించింది.



రేపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, ప్రధాన ఆరు పథకాల తీరును పద్మశ్రీ ఓటర్లకు వివరించారు. అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోను బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి పాలక ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలు కాగితాల మీదికే పరిమితమై పోతున్నాయని, ఆచారణలో వెలుగు చూడడం లేదని, పద్మశ్రీ ఆవేదన వ్యక్తం చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నదని, అధికారమే లక్ష్యంగా ఏ పార్టీ మారిన పర్వలేదు. అన్ని పార్టీలలో వారే ఉంటూ అధికారం కోసం వెంపర్లాడుతున్నారని ఆమె అన్నారు. స్వార్ధ రాజకీయాల కోసం ఆస్తులు కాపాడుకోవడం కోసం రాజకీయాలను అడ్డుపెట్టుకుంటున్న వారికి హుజురాబాద్ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆమె కోరారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలకు జీవన ప్రమాణాలు పెరగాలి. మౌళిక సదుపాయాలు అందుబాటులోకి రావాలి. దోపిడి కమీషన్లు కనుమరుగు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిన్న వయస్కుడైన మీ బిడ్డ ప్రణవ్‌బాబుకు ఒక్కసారి ఓటువేసి గెలిపించండి, మీ వాకిట్లో సేవకునిగా పనిచేస్తాడని పద్మశ్రీ, సుష్మితలు ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ఆమె వెంట మహిళ కాంగ్రెస్ శ్రేణులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిపి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

ఎలిగేడు, ప్రభాత వార్త:

ఎలిగేడు మండల కేంద్రంలో నారాయణ పల్లె గ్రామంలో శనివారం ఎలిగేడు మాజీ ఎంపిపి కొంపల్లి లక్ష్మి దుర్గయ్య, నారాయణ పల్లి సర్పంచ్ మాడ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్సయ్యలు ముఖ్య అతిధిగా హజరై కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి అభ్యర్థి దాసరి మనోహార్ రెడ్డిని గెలిపించాలని భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని, టిఆర్ఎస్ మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బురహాన్ మియాపేట సర్పంచ్ కొండయ్య, సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ఎలిగేడు మాజీ ఉప సర్పంచ్ మహేందర్, టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ కప్పల ప్రవీణ్, నాయకులు నేతరి పోచయ్య, కవ్వంపల్లి అనిల్, బాసన్పెల్లి వినోద్, కవ్వంపల్లి నారాయణ, ముత్తుకుల మల్లేశం, దూడం వీరేశం లతో పాటు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## ప్రతిమ.. ప్రతిభకు కెమిస్ట్రీలో డాక్టరేట్ ప్రధానం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన తిరునహరి ప్రతిమ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీలో అత్యంత ప్రతిభ కనబర్చడంతో రాజస్థాన్ రాష్ట్రంలోని ప్రసిద్ధ మేవార్ యూనివర్సిటీ హన్మకొండ జిల్లా ఓగులాపూర్‌లోని కేర్ కాలాజీ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునహరి ప్రతిమ ఫార్మాస్యూటికల్ కెమెస్ట్రీ విభాగంలో పరిశోధన చేసి, సమర్పించిన పరిశోధనాత్మక వ్యాసం, "డిజైన్, డెవలప్‌మెంట్ ఆండ్ స్కీనింగ్ ఫర్ ఫాసిబిల్ ఫార్మాకలాజికల్ ఆక్టివిటీస్ ఆఫ్ నావెల్ నైట్రోజన్ ఆండ్ ఆక్సీజన్ కంటేయినింగ్ హెటెరో సైక్లిక్ కంపౌండ్స్" అనే అంశంపై యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ టి రామ్మోహన్‌రెడ్డి పర్యవేక్షణలో 2023లో థీసిస్ సమర్పించారు. రాజస్థాన్‌లో యూనివర్సిటీ నిపుణులు అధ్యాయనం చేసిన అనంతరం తిరునహరి ప్రతిమ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీలో కనబర్చిన ప్రతిభకు శుక్రవారం నాడు డాక్టరేట్ (పిహెచ్‌డి) అవార్డు లభించింది. చిన్ననాటి నుండి చదువులో అత్యంత ప్రతిభ కనబర్చిన ప్రతిమ ప్రభుత్వ ఉపాధ్యాయుని కూతురు గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన ప్రతిమ డాక్టరేట్ సంపాదించడం పట్ల కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, హుజురాబాద్ ఎంపిపి ఇరుముల్ల రాణి, చెల్పూర్ గ్రామ సర్పంచ్ నేరేళ్ల మహేందర్‌గౌడ్ ప్రతిమను అభినందించారు. ఈమెకు డాక్టరేట్ రావడం పట్ల గ్రామంలోని విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేసారు.

## మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ చైర్మన్‌గా రమేష్ గౌడ్ నియామకం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ చైర్మన్ గా కొండ రమేష్ గౌడ్ ని నియమించారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ రమేష్ గౌడ్ ని మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ చైర్మన్ గా శుక్రవారం ఓబిసి సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. వారి నియామకంనకు సహకరించిన పొన్నం ప్రభాకర్, బల్మూరు వెంకట్, వొడితల ప్రణవ్, కవ్వంపల్లి సత్యనారాయణ, నాయిని రాజేందర్ రెడ్డిలకు కొండ రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకుంటానని కాంగ్రెస్ పార్టీ జెండా హుజురాబాద్ నియోజకవర్గంలో ఎగిరే విధంగా కృషి చేస్తానని కొండ రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

## పంటకోత ప్రయోగాన్ని నిర్వహించిన ఏవో రజిత

ఇల్లందకుంట, ప్రభాతవార్తః

ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామంలో శనివారం మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగాన్ని రైతు తెడ్ల రాజు పొలంలో నిర్వహించారు. దీనిలో భాగంగా ఎటు 5 మీటర్లు పాడిని సెలక్ట్ చేసుకొని దానిని కోసి కొట్టి 5 మీటర్లకు ఎంత దిగుబడి వచ్చిందనే విషయమై గణాంకశాఖకు పంపించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా గణాంకశాఖ వారు సరాసరి దిగుబడిని లెక్క వేసుకొని మండలంలో పంట నష్టం జరిగినపుడు, అలాగే అగ్రికల్చర్ ఇన్‌కం ఇచ్చేప్పుడు, ఐకేపి సేంటర్లలో వడ్లను అమ్మేటప్పుడు ఎకరానికి ఎన్ని క్వింటాళ్లు అనేది ఈ డాటా ఆధారంగా లెక్కగట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, రైతు తెడ్ల రాజు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**
**- బిఆర్ఎస్‌లో 36వ డివిజన్ నుంచి 200 మంది మహిళల చేరిక**

గోదావరిఖని, ప్రభాతవార్త.



మహిళల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని బిఆర్ఎస్ అభ్యర్థి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం తిలక్ నగర్ గౌడ్ విశ్వం కమ్యూనిటీ హాల్‌లో 36వ డివిజన్‌కు చెందిన గోలి స్వరూప, మెట్టు కవిత లక్ష్మి, అయిలమ్మ, లింగమ్మ, రజిత, వరలక్ష్మి, సౌజన్య, సరోజన, స్వరూప, అంజయ్య, తిరుపతి, రాజయ్య, వెంకటమ్మ, మరియమ్మ, శివయ్యతోపాటు 200 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సబ్బండ వర్గాలకు లబ్ది చేకూర్చే విధంగా సిఎం కెసిఆర్ రూపొందించారని అన్నారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజా ఆమోద్య యోగ్యమైందని అన్నారు. నా ఆడబిడ్డల ఆరోగ్య రక్షణ కోసం మెడికల్ కళాశాలను ఇక్కడ సిఎం కెసిఆర్‌తోను మెప్పించి, ఒప్పించి ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. ఆరు నెలలకు ఒకసారైనా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. సకల వర్గాల సంక్షేమాన్ని కాంక్షించే బిఆర్ఎస్‌ను మరోసారి ఆదరించాలని, కారు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో సిఎంగా కెసిఆర్‌ను మూడవ సారి, రామగుండంలో తనను రెండవ సారి గెలిపించాలని కోరారు. 36వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మూల విజయారెడ్డి, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, చెలకలపల్లి శ్రీనివాస్, జెవి.రాజు, ఎన్ఆర్ఐ వ్యాళ్ల హరీష్ రెడ్డి, అనుముల కళావతి, శాంత లక్ష్మి, లవీనా గుంపుల లక్ష్మి, నర్సింగ్, ఆకుల బాబన్న, జిట్టవేన వేణు, స్వాతి, రాజేష్, హఫీజ్, ఇందిరా, రజిత, సరోజన, సుజాత, నవీనా తదితరులున్నారు.

# రాజ్‌ఠాకూర్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి

**- కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఒక్క అవకాశం కల్పించాలని కాంగ్రెస్ నాయకురాలు, రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్ కోరారు. సింగరేణి ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం కాంట్రాక్టు కార్మికులను ఆమె కలిసి మాట్లాడారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాతపల్లి ఎల్లయ్య, దాసరి ఉమాదేవి సాంబ మూర్తి, ఎండి.సిరాజ్, మాలెం మధు, శ్రీనివాస్, కళావతి, లక్ష్మి తదితరులున్నారు.

# తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**
**- కాంగ్రెస్‌లో ముత్తారం నుంచి భారీగా చేరికలు**

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఏఐసిసి కార్యదర్శి, కాంగ్రెస్ రాష్ట్ర మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల నాయకుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, నాయకులు బండి రాజు గౌడ్, దేశ్ని హరీష్ గౌడ్‌తోపాటు మచ్చుపేటకు చెందిన ముత్తారం మాజీ ఎంపిపి గొర్ల రాజయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వారికి పార్టీ కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని, ప్రజలు బిఆర్ఎస్‌ప్రభుత్వానికి ఓటుతో ఈసారి బుద్ది చెబుతారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఈసారి ప్రజలు ఆదరిస్తున్నారని, కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యమని ప్రజలు భావించి, రాష్ట్రమంతా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మంథనిలో సైతం ఈసారి మళ్లీ కాంగ్రెస్ జెండాను ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, సీనియర్ నాయకుడు మైదం వరప్రసాద్, దుండే రాజేశం, తూటి రఫి, చొప్పరి సంపత్, అనవేన తిరుపతి, గోస్కుల రమేష్, సట్ల సతీష్ తదితరులున్నారు.

# మంథనిలో 60 ఏళ్లలో జరగని అభివృద్ధిని చేసి చూపిన ఘనత పుట్ట మధూకర్‌దే

**- ముత్తారం వైస్ ఎంపిపి సుదాటి రవీందర్**

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని నియోజక వర్గంలో 60 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఒక దఫా ఎమ్మెల్యేగా, ఒక దఫా జడ్పి చైర్మన్‌గా పుట్ట మధూకర్ చేసి చూపించారని ముత్తారం వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు ఆధ్వర్యంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ, మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను ఈ సారి ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, మరిన్ని మంచి పథకాలతో తెలంగాణ ప్రజలకు మరింత సంక్షేమం అందాలంటే మూడవసారి బిఆర్ఎస్‌ను కారు గుర్తుకు ఓటు వేసి అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ముత్తారం ముత్తారం ఉప సర్పంచ్ దేవనూరి సతీష్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, మండల బిసి సెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య, వార్డు మెంబర్లు అమ్ముకుమార్, బేద సంపత్, మల్యాల శంకర్, తూటి లక్ష్మణ్, అనుము చంద్రు, సిద్ద శ్రీను, ఇనుముల కుమార్, ఇనుముల శ్రీనివాస్, రాగుల రవీందర్, కలవేన బాలమల్లు, అల్లం రవి, శ్రీశైలం, బోయిని రాజయ్య, అమ్ము కుమార్, కాసు సమ్మయ్య, దేవనూరి రాజయ్య, సముద్రాల మహేందర్, గ్రామ యూత్ అధ్యక్షులు పెయ్యాల అంజి, యూత్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త



# తెలంగాణలో సబ్బండ కులాలు ధర్మ సమాజ్ పార్టీలో భాగస్వామ్యం కావాలి

**- ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బచ్చలి ఆమని**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణలో సబ్బండ కులాల ప్రజలు ధర్మ సమాజ్ పార్టీలో భాగస్వామ్యం కావాలని ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బచ్చలి ఆమని కోరారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన, పార్టీ పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జి చిలువేరి శ్రీకాంత్‌తో కలిసి మాట్లాడారు. 7శాతం లేని అగ్ర కుల బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఇతర పార్టీలలో బిసి, ఎస్సీ, ఎస్టీ, డిఎస్‌సిలు ఆ పార్టీలను విడిచి సాధించుకున్న తెలంగాణలో సబ్బండ కులాల రాజ్యం కోసం ఎన్నికల సమరంలో నిలువనున్న ధర్మ సమాజ్ పార్టీలోకి భాగస్వామ్యం కావాలని కోరారు. 93శాతం ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీల తరుపున ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ టార్చ్‌లైట్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని, సబ్బండ కులాల ప్రాంతీయ పార్టీ డిఎస్‌పికి మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం 10వాగ్దానాల మేనిఫెస్టోను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎదుల శంకరయ్య, బచ్చలి రాజయ్య, క్యాదశి రాజు, గణేష్, బచ్చలి అరుణ్ తదితరులున్నారు.

# రెండవ రోజు రెండు నామినేషన్ల స్వీకరణ

**- రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ**

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో రెండవ రోజు 2 నామినేషన్లు స్వీకరించినట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 23 రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో బిజెపి తరుపున కందుల సంధ్యారాణి, స్వతంత్ర అభ్యర్థి ముడిమల్ల కీర్తి కాంత్‌లు నామినేషన్ దాఖలు చేశారని రామగుండం రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిక

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతం శేఖర్ శనివారం కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్, మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ పార్టీ కండువా కప్పి సాదారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అల్లం తిరుపతి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీశైలం, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య గౌడ్, నాయకులు సముద్రాల శ్రీనివాస్, కన్నూరి ఓదెలు, ఉగ్గె మొగిలి, కన్నం సత్తయ్య, చొప్పరి రవి తదితరులున్నారు.

# ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి

**- అభివృద్ధి ఏమిటో నేను చేసి చూపిస్తా...**
**- తెలంగాణలో కాంగ్రెస్ అధికారం ఖాయం**
**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం**



చొప్పదండి ప్రభాతవార్త:
చొప్పదండి నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో నేను చేసి చూపిస్తానని టిపిసిసి అదికార ప్రతినిది కాంగ్రెస్ పార్టీ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కొనేరుపల్లి, రుక్మాపూర్, కొలిమికుంట, సాంబయ్యపల్లి, గుమ్లాపూర్ గ్రామాలలో గడప గడపకు ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. 2004 లో అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 108 సేవలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్, పెన్షన్, రుణమాఫీ లాంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు చేయూతనందించారని అన్నారు. 2014 లో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పథకాలనే కాపీ కోట్టి తనవిగా ప్రచారం చేసుకుందని అన్నారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు నేరవేరలేదని అన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి, పేదలకు ఇండ్ల స్థలాలు, ఏక కాలంలో రుణమాఫీ, నిరుద్యోగభృతి లాంటి హామీలను ఏ ఒక్కటి కూడా నేరవేర్చలేదని అన్నారు. అవినీతి అక్రమాలకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవిశంకర్ నిలిచాడని అరోపించారు. గెలిచిన నాలుగేండ్లలోనే వందలకోట్లు అక్రమంగా సంపాదించి తెలంగాణలోనే నెంబర్‌వన్ అవినీతి ఎమ్మెల్యేగా పేరు పొందడాని ఆరోపించారు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయడంతోపాటు, ఐదువందల రూపాయలకే సిలిండర్ అందిస్తామని అన్నారు. మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతోపాటు బోనస్ చెల్లిస్తామని తెలిపారు. ఎస్.సి. ఎస్.టి.లకు రిజర్వేషన్ పెంచడంతోపాటు అంబేద్కర్ అభయహస్తం పథకం క్రింద అర్హులకు 12 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహ పథకం క్రింద ఐదు లక్షల నగదును, దళిత గిరిజనులకు ఆరు లక్షలు చెల్లిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు చేయి గుర్తుకు ఓటు వేసి తనల్ని గెలిపించాలని ఇంటింటా ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, మాజీ సర్పంచ్ మునిగాల సుదీప్ణ సుదాకర్ గౌడ్, ఉపసర్పంచ్ కాసు వేణుగోపాల్‌రాజు, నాయకులు కలకొండ వెంకట్‌రెడ్డి, చొప్ప శ్రీనివాస్, సత్తు శ్రీనివాస్, గన్ను సంతోష్ రెడ్డి, మునిగాల రాజేందర్, కొలపురి శ్రీకాంత్, పెరుక శ్రీనివాస్, లింగంపల్లి మల్లయ్య, నాయకులు కడారి శంకర్, గుర్రం రమేష్‌గౌడ్, మావురం రాములు, నిజానపురం చందు, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, మారం శ్రీనివాస్ యాదవ్, చిలుక సంజీవ్, కునమల్ల రాజశేఖర్, ఎల్లాల అదిరెడ్డి, జక్కుల జనార్ధన్, సంతోష్, ఇర్ల స్వామి, సింగాసాని మల్లేశం, కుకట్ల రాజేశ్, పెరుమాండ్ల రవి, నల్లాల అఖిల్, గోల్లె సంపత్, బండారి రాజేష్, దుర్గం చరణ్‌తేజ, జాడి రాజు, బండారి ఆంజనేయులు, దేవేందర్, నవీన్, తదితరులు పాల్గోన్నారు.

## నన్ను మళ్లీ ఆశీర్వదించి అసెంబ్లికి పంపండి

**- చొప్పదండిని అభివృద్ధి పథంలో నడిపిస్తా..**
**- బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గ ప్రజలు మళ్లీ నన్ను ఆశీర్వదించి అసెంబ్లికి పంపాలని బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ ఓటర్లను అభ్యర్థించారు ఈమేరకు పట్టణంలోని నాలుగు, ఐదు, ఆరు వార్డులలోఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. తాను స్థానికుడనని స్థానికేతరులు అభివృద్ధి చేయరని అన్నారు. చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేశానని అందులో బాగంగానే సెంట్రల్ లైటింగ్ కు నిదులు మంజూరు చేసానని తెలిపారు. కాంగ్రెస్ బిజేపిలను నమ్ముకుంటే బడుగు బలహీన వర్గాలు ఇబ్బందులకు గురి అవుతారని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు భారతదేశంలోనే ప్రజాదారణ పొందాయని అన్నారు. ఏ దేశంలో లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు గడపగడపకు చేరాయని అన్నారు. కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి రైతుబందు, రైతుబీమా, పథకాలు మన రాష్ట్రంలోనే కొనసాగుతున్నాయని అన్నారు. మహిళలకు 400 రూపాయలకే సిలిండర్ సదుపాయాన్ని కెసిఆర్ కల్పిస్తారని అన్నారు. ఇంటింటికి సన్నబియ్యాన్ని అందిస్తారని తెలి పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, జిల్లా కౌన్సిల్ ఫోరం అద్యక్షులు వడ్లూరి గంగరాజు, బిజిలి అనిత తిరుపతి, కొత్తూరి మహేష్, కొత్తూరి నరేష్, బిఆర్ఎస్ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గోన్నారు.

## నియోజకవర్గ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న నాయకుడు మేడిపల్లి సత్యం

**- కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా అద్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్**

గంగాధర ప్రభాతవార్త:
చొప్పదండి నియోజక వర్గ ప్రజా సమస్యలపై అభ్యర్థి మేడిపల్లి సత్యం నిరంతరం పోరాటం చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా అద్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 2014 లో గెలిచిన బొడిగె శోభ 2018 లో గెలిచిని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చొప్పదండి నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో చర్చకు రావాలని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండుసార్లు ఒడిపోయిన నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై మేడిపల్లి సత్యం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. చొప్పదండి నియోజక వర్గంలో బిఆర్ఎస్ బిజేపి అభ్యర్థులపై అసంతృప్తితో ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ఈనెల 30న కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని అన్నారు. చొప్పదండి నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ పేరుతో ఆరు గ్యారంటీలను ఇంటింటికి ప్రచారం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, కొల ప్రభాకర్, రాజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కర్ణాకర్, తాళ్లపల్లి శ్రీనివాస్, సుదర్శన్, అంజయ్య, మల్లేశం, లక్ష్మణ్, తదితరులు పాల్గోన్నారు.



# చొప్పదండి వార్త

## ఇంటింటికి ఎమ్మెల్యే సతీమణి ప్రచారం

రామడుగు ప్రభాతవార్త:



ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మండలానికి చెసిన అభివృద్ధిని చూసి చొప్పదండి ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని కోరుతూ రామడుగు, రుద్రారం, కొక్కెరకుంట, వన్నారం, దేశరాజుపల్లి, వెలిచాల, పందికుంటపల్లి, ఎమ్మెల్యే సతీమణి సుంకె దీవేన పార్టీ నాయకులతో కలిసి గ్రామాల్లో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సుంకె రవిశంకర్‌ను బారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే రవిశంకర్ నియోజకవర్గానికి ఏనలేని అభివృద్ధి చేశారనిఅన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన మెనిఫెస్టో తెలంగాణ ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందని అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఈనెల 30న జరగనున్న అసెంబ్లి ఎన్నికల్లో సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్‌గౌడ్, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, సింగిల్ విండో చైర్మెన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి మార్కొండ కృష్ణారెడ్డి, కలిగేటి లక్ష్మణ్, ఎంపిటిసి సభ్యులు వంచ మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శారద, రాగం లచ్చయ్య, సలావుద్దిన్, అజీజ్, ఆరెపల్లి ప్రశాంత్, తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండల కాసారం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది నాయకులు బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే విజయమని అన్నారు. అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

## బిజేపి ఇంటింటా ప్రచారం

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని వెంకటయ్యాపల్లి, చర్లపల్లి, కొండయ్యాపల్లి గ్రామాలలో పర్యటించి కమలం పువ్వు గుర్తుమీద ఓటు వేసి బిజేపిని గెలిపించాలని చొప్పదండి బిజేపి నియోజకవర్గ అభ్యర్థి బొడిగె శోభ ఓటర్లను కోరారు. అభివృద్ధి బిజేపితోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## బిఆర్‌టియు ఆధ్వర్యంలో కెసిఆర్, కెటిఆర్ చిత్ర పటాలకు పాలాభిషేకం

- పిఎఫ్ కలిగిన ప్రతి బీడీ కార్మికులందరికీ జీవన భృతి ఇస్తాం
- కోరుట్ల బహిరంగ సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి కెసిఆర్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.




తంగళ్ళపల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ బీడీ కార్మికులతో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం కోరుట్లలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ పిఎఫ్ కలిగిన బీడీ కార్మికులందరికీ 3016 రూపాయల జీవన భృతి వచ్చే మార్చి నెల నుంచి అమలు చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మికులకు జీవన భృతి ఇస్తున్న ఘతన కెసిఆర్, కెటిఆర్‌లదేనని అన్నారు. తాజా నిర్ణయంతో బీడీ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బీడీ కార్మికులందరూ కారు గుర్తుకు ఓటు వేసి కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు రాజాన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్, బిఆర్‌టియు నాయకులు కొక్కుల ప్రసాద్, జిందం మల్లేవం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ వెంగల వెంకటేశం, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్ భారీ మెజారిటీతో గెలవాలని తీగల ఎల్లమ్మ ఆలయంలో బిఆర్ఎస్ నేతల పూజలు

- మల్లాపూర్, దేశాయిపల్లె గ్రామాల్లో జోరుగా ప్రచారం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని మల్లాపూర్, దేశాయిపల్లె గ్రామాల్లో బిఆర్ఎస్ నేతలు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు మల్లాపూర్ తీగల ఎల్లమ్మ ఆలయంలో మంత్రి కెటిఆర్ భారీ మెజారిటీతో గెలవాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత మంత్రి కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తును మర్చిపోవద్దని పేర్కొన్నారు. కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని అన్నారు. అనంతరం దేశాయిపల్లెకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గట్టు బాల్ రెడ్డి కుటుంబానికి పార్టీ పక్షాన ప్రమాద బీమా రూ.2లక్షల చెక్కును సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మానస, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూసపల్లి సరస్వతీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పుర్మాని రామలింగారెడ్డి, మాజీ జడ్పీటిసి కోడి అంతయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, సర్పంచ్‌లు పరుశ రాములు, బాలమల్లు, ఎంపిటిసి గుగ్గిళ్ల లావణ్య, నాయకులు రవీందర్ రావు, ముత్యం రెడ్డి, సురువు వెంకట్, రామచంద్రం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ ఎన్నికలు తెలంగాణ అభివృద్ధికి, సమైక్య వాదుల కుట్రలకు జరుగుతున్న ఎన్నికలు

- ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి జగన్ ఆధ్వర్యంలో రెండవ వార్డులో గడప గడపకు తిరుగుతూ బిఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ మంత్రి కెటిఆర్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకమైన ఎన్నికలని, తెలంగాణ అభివృద్ధికి, సమైక్య వాదుల కుట్రలకు జరుగుతున్న ఎన్నికలని అన్నారు. సమైక్య వాదులు ఎన్ని రకాల కుట్రలు చేసిన నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు కెసిఆర్ వెంట ఉన్నారని, తప్పకుండా మూడోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని పేర్కొన్నారు. కోట్లాది ప్రజల హృదయాల్లో దేవుడిగా నిలిచిపోయిన కెసిఆర్‌ను ఒంటరిగా ఎదుర్కోవడం చేతకాక సమైక్యవాదులంతా ఏకమవుతున్నారని అన్నారు. కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలే కెటిఆర్‌కు భారీ మెజారిటీని ఇస్తాయని, తప్పకుండా కెటిఆర్‌కు లక్ష మెజారిటీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస, సర్పంచ్ అనిత, ఎంపిటిసి కోడి అంతయ్య, జాగృతి అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్, సురువు వెంకటి, ఎఎంసి డైరెక్టర్ సద్ది రోజా సురేష్, నాయకులు సురువు వెంకట్, బాల కృష్ణ, రెడ్డి పరుశ రాములు, క్యారం జగత్ కుమార్, మాజీ వార్డు సభ్యులు విజయేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంధ్యారాణి, నేరెళ్ల అనిల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొలిక్కి రాని బిజెపి ఎమ్మెల్యే టికెట్...

- అయోమయంలో పార్టీ శ్రేణులు
- ప్రచారాన్ని ప్రారంభించిన తులా ఉమా

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ బిజెపి అసెంబ్లీ నియోజక వర్గ టికెట్ ఎవరికీ కేటాయించక పోవడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. నామినేషన్ల పర్వం ప్రారంభమైనప్పటికీ టికెట్టు ఎవరికీ కేటాయించకపోవడంతో కార్యకర్తలు పార్టీని వీడి ఇతర పార్టీల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, ఈటెల రాజేందర్ మధ్య రాజీ కుదరక పోవడంతో వేములవాడ ఎమ్మెల్యే టికెట్ ఆలస్యమవుతుందని పార్టీ వర్గాల వారు చర్చించుకుంటున్నారు. వేములవాడ బిజెపి టికెట్ నాకే వస్తుందంటే... నాకే వస్తుందని... చెన్నమనేని వికాస్ రావు, తుల ఉమా ధీమా వ్యక్తం చేస్తూ గ్రామాల్లో పర్యటిస్తున్నారు. శనివారం రోజు ఏకంగా తుల ఉమా మండలంలో ప్రచార రథంతో ప్రచారాన్ని చేపట్టారు. వేములవాడ టికెట్టు వ్యవహారం ఎటూ తేలకపోవడంతో పార్టీ క్యాడర్ మరింత చేజారే అవకాశం ఉంది. చందుర్తి మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య తుల ఉమకు మంచి సన్నిహితుడు కావడంతో మండలంలో తిరుగుతూ తుల ఉమకు మద్ధతుగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం బిజెపి టికెట్ విడుదల చేసే అవకాశం ఉందని కార్యకర్తలు తెలిపారు.

## మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి...

- వేములవాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్
- 7వ తేదీన నామినేషన్ వేస్తున్నట్లు వెల్లడి
- తరలి రావాలని ప్రజలకు పిలుపునిచ్చిన ఆది

**వేములవాడ, ప్రభాతవార్త.** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30నాడు జరుగుతున్న శాసన సభ ఎని న్నికల్లో వేములవాడ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆది శ్రీనివాస్ 7వ తేదీన తన నామినేషన్ దాఖలు చేయబోతున్నట్లు మీడియా సమావేశంలో శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు వేములవాడ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 7వ తేదీన మంగళవారం రోజున 12గంటలకు తన నామినేషన్ వేయబోతున్నట్లు తెలటిపారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి తమ మద్ధతు తెలపాలని కోరారు. తమ మద్ధతు చూసి అధికార పార్టీలో వణుకు మొదలై వేములవాడ ప్రజలు మార్పు కోరుతున్నారని తెలియజేయాలని పిలుపునిచ్చారు. తాము గడప గడప ప్రచారం కోసం వచ్చినప్పుడు మీరు చూపిన అభిమానాన్ని, ప్రేమను నామినేషన్ రోజు కూడా వచ్చి చూపాలని కోరారు. మీ బిడ్డగా వస్తున్నానని, ఒక్క అవకాశం ఇచ్చి మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు.



# వేములవాడ వార్త

## నువ్వా... నేనా...

వేములవాడ భాజాపాలో అభ్యర్థిని తేల్చలేక సతమతం

వేములవాడ, ప్రభాతవార్త.





అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడి దాదాపు పక్షం రోజులు దాటింది. అన్ని పార్టీలలో అభ్యర్థులను ఎంపిక చేస్తూ బి ఫారాలను అందిస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై రెండు రోజులు గడుస్తోంది. బిజెపి ఇంకా వేములవాడ నియోజక వర్గానికి అభ్యర్థిని తేల్చుకోలేక గంధరగోళంలో కొట్టుమిట్టాడుతోంది. ఈ నెల 10 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా, ఇంకా అభ్యర్థిని ప్రకటించకపోవడంతో పార్టీ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే టికెట్ ఖరారైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిఎస్‌పి అభ్యర్థులంతా ప్రచారంలో దూసుకుపోతూ నామినేషన్లు దాఖలుకు సిద్ధమవుతున్నారు. బిజెపి మాత్రం నేటికి వేములవాడ అభ్యర్థి ఎవరో తేల్చుకోలేక పోతుంది. వేములవాడ బిజెపి టికెట్టుపై ఆశలు పెట్టుకున్న అభ్యర్థులు నలుగురు ఉన్నారు. ఇందులో ఒకరు పోటీ నుంచి తప్పుకోగా, మిగతా ముగ్గురు టికెట్ వస్తుందని ఎవరికీ వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇద్దరు నేతల మధ్యనే టికెట్ పోటీ తీవ్రంగా కొనసాగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు కుమారుడు వికాస్, బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిన తుల ఉమల మధ్య తీవ్ర పోటీతో అభ్యర్థి ఎంపిక ఆలస్యం అవుతున్నట్లుగా తెలుస్తోంది. అయితే అభ్యర్థిగా ఎవరిని ప్రకటిస్తారో అన్న సందిగ్ధత పార్టీ నాయకుల్లో, ప్రజల్లో ఉంది. ఓ వైపు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిఎస్పీ అభ్యర్థులు ప్రచారంలో తమదైన శైలిలో దూసుకుపోతుంటే బిజెపిలో నెలకొన్న గంధరగోళంపై ప్రజల్లోనూ ఆసక్తికర చర్చకు దారి తీస్తుంది.

## యువ గర్జన సభను విజయవంతం చేయండి

వేములవాడ, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 6న వేములవాడ పట్టణంలో నిర్వహించనున్న యువ గర్జన సమ్మేళనానికి నియోజక వర్గంలోని విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం వేములవాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యువ గర్జన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ గర్జన సమ్మేళనానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కెటిఆర్‌హాజరవుతున్నారని, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యువజన విభాగం నియోజక వర్గ కో ఆర్డినేటర్ ఈర్లపల్లి రాజు, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, గోలి మహేష్, నిమ్మశెట్టి విజయ్, గుండెకారుల నరేష్, మంద రాజేందర్, వనపట్ల సందీప్ రెడ్డి, పోతు అనిల్, చెట్టిపల్లి నరేష్, వంగ ప్రవీణ్, పసుల అంజి, కొడగంటి శ్యాం, బత్తుల మహేందర్ యాదవ్, కాసర్ల అరుణ్, మంద శేఖర్, గబ్బర్‌సింగ్, నీరటి కిరణ్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు మేలు

## ఆరు గ్యారెంటీ కార్డుల పంపిణీ

రామగిరి-ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని దుద్దిళ్ళ శ్రీనుబాబు అన్నారు.రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ కార్డులు పంపిణీ కార్యక్రమంలో శ్రీనుబాబు పాల్గొన్నారు,ఈ సందర్భంగా గ్రామంలోని కార్యకర్తలు,ప్రజలు,మహిళలు శ్రీనుబాబుకి ఘనస్వాగతం పలికారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్,రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు 2500 నగదు,500లకే గ్యాస్,రైతులకు 2లక్షల రుణమాఫీ,ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అంధించడంతో పాటు విధ్య,వైద్యానికి పెద్దపీట కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు.ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్ళు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడుతుందని,మహిళలకు ఆర్టీసీ



బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసా పథకం ద్వారా రైతులకు,కౌలు రైతులకు ఎకరాకు 15 వేలు,వ్యవసాయ కూలీలకు 12వేలు,వరి క్వింటాల్ కు 500 బోనస్,యువ వికాసం ద్వారా విద్యార్తులకు 5లక్షల విధ్య భరోసా ఋణం,చేయూత పథకం ద్వారా 4000 పించన్ కాంగ్రెస్ ప్రబుత్వం అందిస్తుందని తెలిపారు.కాబట్టి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు సపోర్ట్ చేయాలని,శ్రీధర్‌బాబు ను అత్యధిక మెజార్టితో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మైనారిటీ సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎంపిపి పడగల మానస

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజీబ్ ఆదేశాల మేరకు మైనారిటీ మండల అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీలకు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఎంపిపి పడగల మానస చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను ఆదరించిందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు మైనారిటీలు అండగా ఉండాలని పేర్కొన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో కెటిఆర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా ఇన్‌ఛార్జిలు అంజద్ పాషా, మహమూద్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బండి జగన్, మైనారిటీ మండల మహిళా అధ్యక్షురాలు షాహిదా బేగం, మండల జాగృతి అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, మండల మైనారిటీ నాయకులు ఎండి.అబుకర్, ఎండి.బాసూమియా, నూరుద్దీన్ తదితరులున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సిపిఐ నాయకులు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల, సారంపల్లి, బద్దెనపల్లి, నేరెళ్ల గ్రామాలలోని ఐకెపి సొసైటీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ వరి కోతలు మొదలై 25 రోజులు గడుస్తున్న ధాన్యం కొనుగోలు ప్రారంభం కాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. రైతాంగం ధాన్యాన్ని అమ్ముకోవడానికి వీలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్ముకోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు వెంటనే ప్రారంభించి, రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు రవి, శంకర్, రాంచందర్, బాలరాజ్, రాములు, మల్లయ్య, శంకర్, ఆనంద్, బాలరాజు తదితరులున్నారు.



## మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌కు ఫార్మాడి డాక్టర్స్ అసోషియేషన్ వినతి పత్రం

మంథని - ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాలల్లో ఫార్మాడి వైద్యులకు క్లినికల్ ఫార్మాసిస్టు, క్లినికల్ ఫార్మాకాలజిస్తుగా ఉద్యోగ నియామాకాలు కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేరా ్చలని కోరుతూ ఫార్మాడి డాక్టర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు శనివారం వినతిపత్రం అందించారు. మంథని పట్ట ణంలో వారు శ్రీధర్‌బాబును కలసి వినతిపత్రం ఇచ్చారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తమకు ప్రభుత్వ వైద్యశాల్లో నియామాకాలు కల్పించాలని ఎన్నో సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నామని తాము 6సంవత ్సరాలు కష్టపడి చదివినా ఫార్మాడివైద్యులను గుర్తించటం లేదన్నారు. దీనిపైన కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఇంఛార్జీలు డాక్టర్ శీలం నరేష్,డాక్టర్ ముక్కెర రవిందర్, సంతోష్, మహేష్,అభినవ్ ఉన్నారు.

# శ్రీనుబాబు సమక్షంలో కాంగ్రెస్ లో భారీగా చేరికలు

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని బేగంపేట,ఆదివారం పేట,కల్వచర్ల గ్రామంలోని ప్రజలు,మహిళలు,యువకులు దాదాపు 220 మంది శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు.వీరికి దుద్ధిళ్ళ శ్రీనుబాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగడుతూ,రానున్నది కాంగ్రెస్ రాజ్యమేనని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను వివరిస్తు శ్రీధర్‌బాబు ను అత్యధిక మెజారితో గెలిపించాలని కోరారు.

# ధర్మపురి వార్త

# వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజా తీర్పుకు వెలుతున్న

## కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభిమానునల ప్రేమాభిమానాలు కన్నాల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు తీసుకుని ప్రతి సారి తాను ఎన్నికల్లో నామినేషన్‌ని ప్రజల తీర్పుకోసం వెలుతానని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని కన్నాల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామిని దరి ్శంచుకుని ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార రథానికి పూజలు చేసి ప్రారంభించారు. అనంతర ఆయన మాట్లాడుతూ ప్రతిసారి కన్నాల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారి ఆశీస్సులు తీసుకుని నామినేషన్ వేయటం జరుగుతుందన్నారు. మంథని నియోజకవర్గలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వస్తే పేద ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అన్నివిధాలుగా న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, మంథని బ్లాక్ కాం గ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, శశిభూషణ్‌కాచే, జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు, కార్యదర్శి నూకల బానయ్య, కుడుదల వెంకన్న, కన్నాల సర ్పంచ్ చిదురాల మంగ దామోదర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు చొప్పరి సదానందం, స్వరూప్‌రెడ్డి, జాగరి స్వప్న సదానందం, పెండ్రు సురేష్‌రెడ్డి, బూడిద శంకర్, మంథని సత్యం, పేరవేన లింగయ్యయాదవ్, పర్శవేన మోహన్‌యాదవ్, లైశెట్టి రాజు, మంథని కౌన్సిలర్లు పెండ్రు రమసురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, మహిళా నాయకులు అయేషా ఫాతిమా ఆరిఫ్, మార్పాక నిహారిక, ముస్కుల కరుణశ్రీ సురేందర్‌రెడ్డి, లైశెట్టి రజిత, ఒడ్నాల ప్రవల్లిక, మూల సరోజన, జనగామ రత్నదీప, సోషల్‌మిడియా కన్వీనర్ ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు

మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలోని ఆరెంద గ్రామానికి చెందిన సింగిల్‌విండో డైరక్టర్ పెద్దిరాజు ప్రభాకర్ రామగిరి మండలం బిజెపి నాయకులు ముస్త్యాల గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు వారి అనుచరులతో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంథని ఎస్‌ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వారు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్ ్వనించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని అదేవిధంగా కాంగ్రెస పార్టీ భారీ మోజార్టీతో విజయం ససాధించే విధంగా ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాం గ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, బ్లాక్ కాం గ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు, కార్యదర్శి నూకల బానయ్య, మండల వైస్ ఎంపిపి స్వరూప్, మాదరవేన పర్వతాలు యాదవ్, కుడుదల వెంకన్న, మంథని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గం అభివృద్ధికి సంక్షేమానికి అంకితభావంతో కృషిచేస్తా

## కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

రా ష్ట్రంలోని అన్నివర్గాలకు న్యాయం జరగాలంటే తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలుఆదరించి ప్రభుత్వంలోకి తీసుకవస్తేనే సాద్యమని అదేవిధంగా మంథని నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమానికి అంకిత భావంతో తాను కృషిచేస్తానని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఒకసారి ఆదరించాలని మంథని కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన ఆయన విలేకరులతో మాటా ్లడారు. మంథని నియోజకవర్గానికి తాను కాంగ్రెస్ అభ్యర్థిగా 6వ సారి నామినేషన్ దాఖలు చేయటం జరిగిందని తనకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధ్ర, అధ్యక్షుడు ఖర్గే, రాహూల్‌గాంధీతో పాటు టిపిసిసి నాయకులకుఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రెండు సార్లు తెలంగాణ ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారని ఒకసారి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. మంథని నియోజవర్గానికి నీళ్ల నియామాకాలు, నిధులు మంథని నియోజకవర్గమును తీసుకరావటానికి తాను నిరంతరం కృషిచేస్తానన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం మంథని నియోజకవర్గానికి ఏలాంటి అభివృద్ధికి సహకరించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మంథని నియోజకవర్గాన్ని ఆదర్శనియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలు ప్రజలకు ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వార నెలకు రూ.2,500, ఆడబిడ్డల పెళ్లిలకు ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం అందిస్తామన్నారు. అదేవేఇధంగా విద్యార్తులకు ఆర్థిక భరోసా, ఆర్టీసీలో మహిళకకు ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలెండర్ ధర రూ.500 తగ్గించటంతో పాటు 200 యూనిట్లు ఉచితంగా అందించటం జరుగు తుంద న్నారు.రూ.2లక్షల రుణమాఫీ, కనీసమద్దతు దరత పాటు బోనస్ రూ.500 అందిం చటంతోపాటు కౌలు రైతులకు కూడ ఎకరానికి రూ. 12వేలు అందించటం జరుగుతుందన్నారు. భూమిలేని వ్యవసాయ కూలాలకు కూడ రూ.12 అందించటం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక్కరి అందించటం జరుగుతుందన్నారు. పెన్షన్‌ను రూ.4వేలకు పెంచటం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, మంథని బ్లాక్ కాం గ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి,మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, శశిబ ూషణ్‌కాచే, జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సి ంగరావు, కార్యదర్శి నూకల బానయ్య,కుడుదల వెంకన్న కాంగ్రెస్ నాయకులు చొప్పరి సదానందం, స్వరూప్‌రెడ్డి, మ హాదేవపూర్ ఎంపిపి రాణిబ ాయి,మహాదేవపూర్ జడ్పీటీసీ, కమా న్‌పూర్ సింగిల్‌విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, అక్బర్‌ఖాన్, రాజబాబు, బూడిద శంకర్, మంథని సత్యం, పేరవేన లింగయ ్యయాదవ్, పర్శవేన మోహాన్‌యాదవ్, మంథని కౌన్సి లర్లు పెంద్రు రమసురేష్‌రెడ్డి, చొప్పకట ్ల హన్మంతరావు, మహిళా నాయకులు అయేషా ఫాతిమా ఆరిఫ్, మార్కా నిహారిక, ముస్కుల కరుణశ్రీ సురేందర్‌రెడ్డి, మూల సరోజన, లైశెట్టి రజిత, ఒడ్నాల ప్రవల్లిక, రత్నదీప, సోషల్‌మిడియా కన్వీనర్ ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# మంథని వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మహాదేవపూర్ సింగిల్‌విండో చైర్మన్

మంథని - ప్రభాతవార్త



బిఆర్‌ఎస్ సీనియర్‌నాయకుడు మహాదేవపూర్ సింగిల్‌విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి ఆయన బార్య బిఆర్‌ఎస్ ఎంపిటిసి చల్లా రమ శనివారం వారి అనుచరులతో ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు శ్రీధర్‌బాబు తిరుపతిరెడ్డి దంపతులకు కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి పార్టీలో ఆహ్వానించారు. మహాదేవపూర్ మండలం నుండి ఇంతముందు ఎంపిపి రాణిబాయితో పాటు పలువురు ఎంపిటిసిలు బిఆర్‌ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరగా నేడు సింగిల్‌విండో చైర్మన్ త తిరుపతిరెడ్డితో పాటు ఆయన సతీమణి బిఆర్‌ఎస్ ఎంపిటిసి చల్లా రమ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరటంతో మహాదేవపూర్ మండలంలో బిఆర్‌ఎస్ పార్టీ పెద్ద షాక్ తగిలినట్లయింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, మహదేవపూర్ ఎంపిపి రాణిబాయి, జడ్పీటీసీ సుగుణ, నాయకులు రాజబాబు, అక్బర్‌ఖాన్, ఆశోక్, వామన్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ వారెంటీ లేని పథకాలను నమ్మి మోసపోవద్దు

## - బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్ట్ ఆచరణ యోగ్యం కాని ఆరుగ్యారెంటీ పథకాలతో ప్రజలను మోసం చేయటానికి వస్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని మంథని నియోజకవర్గంలో జరిగిన జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఓట్లు వేయాలని బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. శనివారం మంథని ముని ్సపల్ పరిధిలోని బోయినిపేట, గొల్లగూడెంలో మున్సి పల్ చైర్‌పర్స న్ పుట్ట శైలజతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన 5సంవత్స రాలు ఏలాంటి అభివృది ్ధ పనులు చేయని వ్యక్తి మళ్లీ ఓట్లు అడుగటానికి వస్తున్నాడని అలాంటి వారిని నమ్మవద్దని ఆయన అన్నారు. ఎన్నికలు వస్తున్నాయని కమ్యూనిటి హాల్స్ కు నిధులు మంజూరు చేయటం వారిని మభ్యపెట్టడం కాదా అన్నారు. కాం గ్రెస్ నాయకులు ఎన్నికలు రాగానే నోట్లకట్టలతో దిగుతారని ప్రజల సమస్యలు వారికి పట్టవన్నారు. నోట్ల సంచులతో బిఆర్‌ఎస్ నాయకులను ప్రజాప్రతినిధులను కొనుగోలుచేస్తున్నారనని ఆయన ఆరోపించారు. గతంలో బోయినిపేట,గొల్లగూడెం ఏవిధ:గా ఉంది నేడు ఏవిధంగా అభివృద్ధి చెందిందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. పనిచేసే నాయకులు ఎవరు ఓట్లకోసం వచ్చే నాయకులు ఎవరో గమనించాలన్నారు. 2018లోతనపైన అనేక తప్పుడు ఆరోపణలు చేసి తనను ప్రజలనుండి దూరం చేశారని మళ్లీ తనపైన అసత్యప్రచారం చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో బిసి వ్యక్తి ఎదిగితే అణిచివేయాలని చూస్తున్నారని ఆయన అన్నారు. ఓట్లకోసం వచ్చే కాంగ్రెస్ నాయకులు బిసిలు తగినవిధంగా గుణపాఠం చెప్పాలన్నారు. వాస్తవాలు ఏమిటో మంథని ప్రజలకు తెలుసునని వారు ఆలోచించి ఓట్లు వేస్తారని ఆయన అన్నారు. పథకాలపేర్లు చెపుతున్న కాంగ్రెస్ నాయకులకు ప్రభుత ్వంలో ఉన్న సమయంలో ఎందుకు గుర్తుకు రాలేదన్నారు. పేదలకు అందించే పెన్షన్‌ను రూ.200నుండి పెంచలేని కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రూ..4వేలు ఇస్తామని చెప్పటం విడ్డూరమన్నారు. బిఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో పాటు తన స్వంత మ్యానిఫెస్టోతో ప్రజల ముందుకు వస్తున్నానని బిఆర్‌ఎస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సి లర్లు కాయితి సమ్మయ్య, నక్క నాగేంద్రశంకర్, బిఆర్‌ఎస్ నాయకులు ఏగోలపుశంకర్‌గౌడ్, బత్తుల సత్యనారాయణ, బుద్దార్తి రాణి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ కారులను విస్మరించిన ప్రభుత్వం

మంథని రూరల్ - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉద్యమించి జైలుకు వెళ్లిన ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవటం లేదని తెలంగాణ ఉద్యమకారుల పోరాట కమిటి మంథని ఇంఛార్జీ గోగుల రాజిరెడ్డి ఆరోపించారు. శనివారం మంథని పట్టణంలోని శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం పట్టించుకోవకపోవటం విచారకరమన్నారు. ఉద్యమకారుల పోరాట ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల బోర్డు ను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు హామిలు నేరవేర్చేవిధంగా స్పష్టమైన హామి ఇచ్చిన పార్టీకే తెలంగాణ ఉద్యమకారులు మద్దతు తెలుపుతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జ్యోతిరెడ్డి, బత్తుల శంకర్, పాలోజు సత్యనారాయణ, యాదండ్ల గట్టయ్య, బత్తుల శంకర్, బోయిని రాజన్న, మట్ట రాజయ్య, లక్ష్మినారాయణ, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుండి బిఆర్‌ఎస్ పార్టీలో చేరిక

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పల ్రపార్టీల నాయకులు శనివారం బి ఆర్ ఎస్ అభ్యర్థి పుట్ట మదు సమక్షంలో పార్టీలో చేరారు. రాజగృహాలో నిం ్వహించిన రామగిరి మండలం చంద నాపూర్ గ్రామ వార్డు సభు ్యడు పు ష్పలత సంతోష్, గాజులపల్లి గ్రామానికి చెందిన రొద్ద ఆదర్శ్ అదేవిధంగా కమాన్‌పూర్, ముత్తారం మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు బిఆర్‌ఎస్‌లో చేరగా వారికి బిఆర్‌ఎస్ పార్టీకండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కార్యకర్తలు ఇంటింటికి చేరవేయాలని మంథని నియోజకవర్గంలో చేసిన సేవాకార్యక్రమాలు, జరిగిన అభివృద్ధి పనులు బిఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామార్శించిన బిఆర్‌ఎస్ అభ్యర్థి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన రోడ్డ ఆదర్శ్, ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన జెట్టి కనుకయ్య మృతిచెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను బిఆర్‌ఎస్ అభ్యర్తి పుట్ట మధు పరామార్శించారు. శుక్ర వారం వివిధ కారణాలతో మృతి చెందిన వీరి మృతదేహాలకు స్థానిక పోస్టు మార్టం గదివద్ద నివాలు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ నాయకులు జంజర్ల శేఖర్‌తో పాటు పలువురు ఉన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిపై ఎంపిపి భర్త పిర్యాదు

మంథని - ప్రభాతవార్త

మంథని కాంగ్రెస్ అభ్యర్థి తనను పార్టీ మారాలని తనకు లంచం ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని పదేపదే ఫోన్‌ద్వార ఒత్తిడితీసుక వస్తున్నాడని పేర్కొంటూ శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి కమాన్‌పూర్ ఎంపిపి భర్త రాచకొండ రవి ఫిర్యాదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించి తనను పార్టీ మారాలని డబ్బులు ఇస్తామన్నా వారిపైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# 24గంటల పాటు షిఫ్టుల వారీగా సర్వేలెన్స్ విధులు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సర్వేలెన్స్ చెక్ పోస్టు వద్ద అధికారులు 24గంటల పాటు అప్రమత్తంగా షిఫ్టుల వారీగా విధులు నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ కాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం గోదావరి బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్స్ చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెక్ పోస్టు వద్ద సిసి కెమరాలు 24గంటలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, 24గంటల పాటు చెక్ పోస్టు వద్ద షిఫ్టుల విధానంలో అధికారులు విధులు నిర్వహించాలని, పోలీసు అధికారులు, స్టాటిక్ సర్వేలైన్స్ బృందాలు సమన్వయంతో చెక్ పోస్టు వద్ద పకడ్బందీగా విధులు నిర్వహించాలని అన్నారు. చెక్ పోస్టు వద్ద తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జప్తు చేసిన నగదును రిజిస్టర్‌లో నమోదు చేసి సంబంధిత వ్యక్తులకు రశీదు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## రుద్రంగి చెక్‌పోస్టును తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**రుదర్గి ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీ చేసి రిజిస్టర్ పరిశీలించడంతో పాటు పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావారణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ఎన్నికల నిబంధన ప్రకారం 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులతో ప్రయాణం చేయవద్దన్నారు. ఒకవేల 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులతో ప్రయాణిస్తే సంబంధిత ఆధారాలు చూపించాలన్నారు. తనిఖీ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు వాహనాలు తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను ఆరికట్టాలని సూచించారు. అనంతరం రుద్రంగి, మానాలలో పోలీంగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కిరణ్‌కుమార్, ఎస్ఐ రాజేష్‌లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమీకృత కంట్రోల్ రూం, మీడియా సెంటర్‌ను పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** కలెక్టరేట్‌లోని సమీకృత కంట్రోల్ రూం (ఫిర్యాదు పర్యవేక్షణ కేంద్రాన్ని) ఎన్నికల పరిశీలకులు మణిగండ సామి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌లతో కలిసి పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై 1950 టోల్ ఫ్రీ నెంబర్, సీ విజిల్ యాప్, కంట్రోల్ రూం, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను సమీకృత ఎన్నికల జిల్లా కంట్రోల్ రూం ద్వారా క్షేత్రస్థాయి సిబ్బంది ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని జిల్ల కలెక్టర్ ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. చెక్‌పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎన్నికల వాహనాల మూమెంట్‌ను జిపిఎస్ అధారిత పర్యవేక్షణ, కంట్రోల్ రూంనుంచి పర్యవేక్షణ చేస్తున్నట్లు సత్వర చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన టివిలను వాచ్ చేస్తూ ఎన్నికల ఉల్లంఘనలు, ఫిర్యాదులు, ప్రకటనలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం కోసం వచ్చే ప్రకటనలకు పరిశీలిస్తూ నిబందనల మేరకు ఉన్న ప్రకటనలకు అనుమతులును మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి రామకృష్ణ, ప్రత్యేక అధికారి స్వప్న, జిల్లా పౌర సంబందాల అధికారి మామిండ్ల దశరథం, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారులు పిబి శ్రీనివాస చారి, జిల్లా లేబర్ అధికారి రఫీ, ఎస్పీ కార్పోరేష్ ఈడీ వినోద్, చేనేత జౌళి శాఖ జిల్లా అధికారి సాగర్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్‌కు ఝులక్.. కారు దిగిన అరుకాల, శ్రీరాం శ్యాం

**- కాంగ్రెస్‌లో ఒకరు.. బిజెపిలో మరోకరు చేరిక**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలానికి చెందిన సీనియర్ నేత, మాజీ జెడ్పిటిసి అరుకాలం వీరేశలింగం, జమ్మికుంట ప్రస్తుత జెడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం చెప్పపెట్టకుండా కారు దిగి.. ఒకరు కాంగ్రెస్‌లో చేరగా, మరొకరు భారతీయ జనతా పార్టీలో చేరారు. దీనితో బిఆర్ఎస్ పార్టీకి ఒక్కసారిగా ఝులక్ ఇచ్చినట్లు అయింది. అరుకాల వీరేశలింగం ఒకనాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాటి స్వర్గీయ మాజీ మంత్రి ముద్దసాని దామోదర్‌రెడ్డి పై కమాలపూర్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీచేసి స్వల్ప మెజార్టీతో ఓటమి పాలైయ్యారు. 2004లో కాంగ్రెస్ లో టికెట్ ఇచ్చే సమయానికి ఆనాడు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ కండువా కప్పుకుని వీరేశలింగం కారు ఎక్కాడు. ఈటల రాజేందర్‌ను మూడుసార్లు ఎన్నికలలో గెలుపుకు బాధ్యతలు తీసుకుని కృషి చేసారు. ఈటల రాజేందర్ బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిన బిఆర్ఎస్‌లోనే ఉండిపోయిన నేత అరుకాల వీరేశలింగం, ఒక్కసారిగా శు క్రవారం రాత్రి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు సమక్షంలో హైద్రాబాద్‌లో కాం గ్రెస్ పార్టీ కండువా కప్పుకుని సొంతగూటిలో అడుగు పెట్టారు. జమ్మికుంట మండల ప్రస్తుత జెడ్పిటిసి కొనసాగుతున్న కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి తెలంగాణ ఉద్యమనేత డాక్టర్ శ్రీరాం శ్యాం శుక్రవారం రాత్రి వరకు జమ్మికుంటలోనే బిఆర్ఎస్ పార్టీలో కొనసాగారు. శనివారం ఉదయం 7గంటల సమయంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే ధర్మారావు సమక్షంలో బిజెపి కండువా కప్పుకుని హన్మకొండలో భారతీయ జనతా పార్టీలో చేరారు. దీనితో ఒక్కసారిగా జమ్మికుంటలో రాజకీయాలు వేడెక్కిపోయాయి. తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ పార్టీలో అలుపెరగని పోరాటం చేసి, కేసిఆర్‌తో తమ్ముడు అని పిలిపించుకున్న శ్రీరాం శ్యాం బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచి ఎన్నికల సమయంలో కారు దిగి వెళ్లిపోవడంతో సర్వత్ర చర్చ జరుగుతుంది. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు 20రోజులుగా మూడు సార్లు పలు రహస్య ప్రదేశాలలో సమావేశాలు పెట్టినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలిసింది. పలువురు అధికారంలో ఉన్న మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు కారు దిగి కాంగ్రెస్‌లో గానీ, బిజెపి పార్టీలో గానీ కలవడానికి ఒక బలమైన నేత పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. ఈ రెండు మండలాలలో బిఆర్ఎస్ పార్టీలో పొంచి ఉన్న ప్రమాదాన్ని పసిగట్టిన బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ కనుసన్నులో బుజ్జగింపుల పర్వం కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచి ఎన్నికల సమయంలో బయట అడుగు పెడుతున్న నేతలపై ఓటర్లు చీఫ్‌గా కామెంట్లు చేస్తున్నారు.

## ఒకవైపు కరీంనగర్‌లో పాదయాత్ర మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం

**- 6న నామినేషన్ వేయనున్న బండి సంజయ్**



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ మరోసారి పాదయాత్రకు సిద్ధమైనట్లు తెలిపారు. ఈనెల 7 నుండి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పాదయాత్ర చేయబోతున్నారని ఆయన అన్నారు. తొలిరోజు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అంబేద్కర్ నగర్‌లోని 24వ డివిజన్‌లో పాదయాత్రకు శ్రీకారం చుడుతున్నాట్లు స్పష్టం చేశారు. ఒకవైపు తను పోటీ చేసే నియోజకవర్గంలో పాదయాత్ర చేయడంతోపాటు మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలతో ఎన్నికల ప్రచారం చేయనున్నాట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులు వారి నియోజకవర్గాల్లో ప్రచారానికి రావాలంటూ పార్టీ నాయకత్వంపై పెద్ద ఎత్తున ఒత్తిడి చేస్తుండటంతో తనకు ప్రత్యేకంగా హెలికాప్టర్ కేటాయించిందన్నారు. 8,9,10వ తేదీల్లో ఎక్కడెక్కడ ప్రచారం చేయాలనే అంశంపై షెడ్యూల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. తొలిరోజు సిరిసిల్ల నారాయణపేట, మరుసటి రోజు ఖానాపూర్, మహేశ్వరం నియోజకవర్గాల్లో ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈనెల 6న బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లోని కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం నుండి కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి నామినేషన్ వేయనున్నట్లు ఆయన తెలిపారు.

## టిక్కెట్లు అమ్ముకునే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది

**- బీజేపీ, కాంగ్రెస్ ముసుగులో రాష్ట్రంలోకి ఆంధ్ర నాయకులు**
**- మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** టికెట్లు, బీ ఫామ్‌లు అమ్ముకునే సంస్కృతి కాంగ్రెస్ పార్టీదని, మాయ మాటలు చెప్పి కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పట్ల జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం చేగూర్తి, నల్లగుంటపల్లి గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్థులు డప్పు చప్పుళ్లతో గంగులకు స్వాగతం పలుకగా, ఇంటింటికి తిరుగుతూ ఆయన ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం రాక ముందు అన్నదాతలు నీళ్ళ కోసం ఆకాశం వైపు ఎదురు చూసే పరిస్థితి ఉండేదన్నారు. నీళ్ళులేక వేసిన పంటలు ఎండిపోయి అప్పులపాలయ్యారని తెలిపారు. కానీ నేడు స్వయంపాలనలో కాళేశ్వరం జలాలతో పల్లెలు సస్యశ్యాలం అయ్యాయని అన్నదాత అప్పులు చేసే పరిస్థితి రాకుండా పంట పెట్టుబడికి రైతు బంధు అందజేస్తున్నమన్నారు. రాష్ట్ర సంపదను రాష్ట్రం ఏర్పడక ముందు ఆంధ్ర నాయకులు దోచుకెల్లి తెలంగాణను ఎండబెట్టరని ఆరోపించారు. రాష్ట్రం వచ్చాక మన సంపద మనకు రావడంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుండడంతో ఆంధ్ర నాయకులకు కళ్ళ మంట మొదలైందని అన్నారు. ఆనాడు తెలంగాణ వస్తే గుడ్డి దీపం అవుతుందన్న అప్పటి ముఖ్యమంత్రిఇ కిరణ్‌కుమార్ రెడ్డి బీజేపీ ముసుగులో మళ్ళీ వస్తున్నడని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ముసుగులో ఆంధ్ర నాయకులు మళ్ళీ వస్తున్నారని, కేసీఆర్‌ను ఓడించి తెలంగాణను మళ్ళీ ఆంధ్రలో కలపాలని వేచి చూస్తున్నారని అన్నారు. మన తాతలు తండ్రులు చేసిన తప్పుతో యాభై ఏళ్ల గోస పడ్డామని మరోసారి ఓటు వేసి తప్పు చేస్తే మన పిల్లల భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. కరీంనగర్ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మూడు సార్లు నన్ను గెలిపించారని, పదిహేనేళ్లుగా మీ బిడ్డగా మీ కళ్ళ ముందే ఉన్నానని, నెల రోజులు నా కోసం కష్టపడితే ఐదేళ్ల మీ ఊరి కోసం పాటు పడతానని అన్నారు.

